# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

సంపుటి : 10 సంచిక : 10


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| దివ్య బ్రాహ్మణుడు.... | గుండాబత్తిని | 4 |
| లోకం తీరు | హన్నాకృప డెస్క్ | 5 |
| మరుగైన ఇశ్రాయేలు.... | హన్నాకృప డెస్క్ | 6 |
| నేను క్రీస్తును పోలి నడుచు... | శ్రీమతి ఆలూరు నిర్మలా మ్యాత్యూస్ | 8 |
| ఓ పేదా! ఓటమి నీదా? | బి.ఎ.విజయం, బేస్తవారిపేట | 9 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ॥టి.యస్.వి.ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఏప్రిల్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 16 |
| సౌందర్య ఆరాధనలో..... | రెవ. కంచర్ల ప్రభుదాస్ , నెల్లూరు | 18 |
| యెషయా ప్రవక్త | రాజేంద్ర | 19 |
| కీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి , పులివెందుల | 21 |
| సాక్ష్యము | శ్రీమతి శారా అబ్రాహాము , కాకినాడ | 23 |
| గొల్లపల్లి నతానియేలు | ఎన్.యమ్.సుందరమణి గిడియన్ | 25 |
| యేసు కథ | కొడవటికంటి | 27 |
| సాక్ష్యము | సేకరణ - యోగేశ్వరరావు | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

మీరెన్నన్నా చెప్పండి - లూకా సువార్త 21వ అధ్యాయములో ఓ బీద విధవరాలు తన దగ్గర ఉన్న రెండు కాసులు చందా పెట్టెలో ఎందుకు వేసింది? రెండు కాసులు అంటే ఏదో పనికి రాని పైసలు కాదు. వాటితో ఆమె ఒక పూట భోజనము చెయ్యవచ్చు.

నా చిన్నతనంలో 1948 లో తుని ప్రక్కన భీమవరం కోటలో ఉన్నప్పుడు ఒక పైసాకి ఇప్పుడు ఒక రూపాయికి ఇచ్చే బోండా ఒకటి ఇచ్చేవారు. అంటే అరవై సంవత్సరాల క్రితం ఒక కాసు ఇప్పుడు ఒక రూపాయి. మరి - 2000 సంవత్సరముల క్రితం ఒక కాసు ఎంత? ఆమె కానుకల పెట్టెలో వేసిన రెండు కాసులు చాలా విలువైనవే! అయితే ఆమె దగ్గర ఉన్నది, అదే - ఆమె తన దగ్గర ఉన్నదంతా దేవునికి ఇచ్చింది. ఎందుకు? దేవుని గుడిలో పాస్టరుగారి (యాజకుని) పోషణ కొరకా? ఆమె ఆ డబ్బులు మరి దేనికైనా వాడుకోవచ్చు. కానీ ఆమె - తన దగ్గర ఉన్నది అంతా దేవునికి ఇవ్వాలనుకున్నది. ఆమె దగ్గర ఇంకా డబ్బులు ఉన్నా అవి కూడా ఆ రోజు ఆ కానుక పెట్టెలో వేసి ఉండేది.

అలా డబ్బులు కానుకల పెట్టెలో వేస్తే దేవుడు తనకు ఇంకా ఇస్తాడని ఆమె వెయ్యలేదు. దేవునికి కానుక ఇవ్వటం ఆమె అలవాటు. అలా ఇవ్వటంలో ఉన్న ఆనందం ఆమెకు తెలుసు. ఇంతకుముందు ఆమె చాలాసార్లు తన దగ్గర ఉన్నదంతా కానుకల పెట్టెలో వేసింది. ఇప్పుడు వేసింది. దేవుడు తనకు మళ్ళీ ఇవ్వాలని తండ్రికి షరతు పెట్టలేదు. ఇవ్వటం ఆమె అలవాటు. ఇతరులకు ఇచ్చి తాను సంతోషపడటంలో ఎంత ఆనందం ఉందో ఆమెకు తెలుసు.

పూర్వం వ్యక్తుల ద్వారా బ్యాంకులు నడుపబడు చుండేవి. ఒక పాస్టరుగారు ఓ బ్యాంకు యజమాని దగ్గరకు బయలుదేరాడు. ఆ బ్యాంకు దివాలా తీసుంది. ప్రార్థన చేసి వస్తానని బయలుదేరాడు. బ్యాంకు యజమాని దగ్గర ప్రార్థన చేసిన తర్వాత అతను వెయ్యిరూపాయల చెక్కు పాస్టరుకు ఇచ్చాడు. కానీ పాస్టరు "అయ్యా! మీరు ఇబ్బందులలో ఉన్నారు. బ్యాంకు మూతపడింది, వద్దండి" అన్నాడు. ఆ యజమాని "ఔను కదా! మా బ్యాంకు మూసి వేస్తున్నాము" అని ఆ పాస్టరు చేతిలోని చెక్కును తీసుకొని పదివేల రూపాయలకు మరియొక చెక్ వ్రాసి ఇచ్చాడు. "ఔను, మీకు ఇచ్చే ఆఖరి చెక్ ఇదే కదా!" అన్నాడు. ఇవ్వగలిగిన స్థితిలో దేవునికి ఇవ్వగలిగినంత ఇవ్వటం - దేవుడు బీదవాడని కాదు, ఆ పాస్టరుని పోషించలేడని కాదు. తను దేవుని పేరిట ఇచ్చి తన హృదయానికి నెమ్మది పొందటం.

ఓ ఇంటి యజమాని పెరట్లో కూరగాయల విత్తనాలు పెడుతున్నాడు. చక్కగా విత్తనాలు పెట్టి నీళ్ళు పోసి ఇంట్లోకి వచ్చాడు. ఆయన భార్య పెరట్లోకి వెళ్ళి "మిగిలిన విత్తనాలు ఇవ్వండి పెరట్లో పెడతాను" అన్నది. "ఇక స్థలం లేదు. నేను విత్తనాలు పెట్టి వచ్చాను" అన్నాడు. "అయ్యో! ఇంకా చాలా స్థలం ఉందయ్యా! నా వెంట రండి" అని మిగిలిన విత్తనాలు అన్నీ పెట్టి వచ్చింది.

మనం దేవుని పేరిట ఇచ్చే ప్రతిపైసా మరో వెయ్యి పైసలను తెస్తుంది అని నమ్మిన వారెవరు? దేవుడు నమ్మక మైన వాడు కదా! పాస్టరు ముఖం చూసి చందా ఇవ్వకూడదు. పాస్టరు ముఖం మనం చూసినా, చూడకపోయినా ప్రభువు చూస్తున్నాడు. అలా దేవుని విశ్వసించకుండా చేసే సేవ - సేవకాదు. పనిచ్చెయటం వరకే సువార్తికుని బాధ్యత - అని సేవచేసేవారు అనుకోవాలి. నేను బీద సేవకుడను అని ఎన్నడు చెప్పకూడదు.

ఉదయాన్నే నిద్ర లేచిన కాకి కొరకు ఈ భూమి మీద ఆహారం సిద్ధపరచి ఉంచిన దేవుడు తన సేవకునికి సిద్ధ పరచలేడా? (ఆ సువార్తికుడు యదార్థపరుడు కానందు వలన బీదసేవకుడు అయ్యాడు.)

మన ఇంటికి వచ్చే క్రైస్తవ ఆధ్యాత్మిక పత్రికలకు చందా పంపించని వారందరూ బీదలే కదా! దేవునికి ఇవ్వని దేవుని డబ్బు మందులషాపుకు వెళ్తుంది. అప్పుడు అది కల్తీమందు అయినా, అసలుకి పదింతలు అన్యాయంగా షాపతను అమ్మినా ఆలోచించము. కానీ ఈ మందుల కొరకు ఎందుకు డబ్బు ఖర్చు చెయ్యవలసివచ్చిందో ఆలోచించము.

**(సశేషం)**

# దివ్య బ్రాహ్మణుడు - ప్రభువైన యేసుక్రీస్తు! 6

గుండాబత్తిని

**5. సమరయ వారు :-**

ఆ సమరయులు ఆయన యొద్దకు వచ్చి, తమ యొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక, ఆయన అక్కడ రెండు దినములుండెను. ఆయన మాటలు విని నందున ఇంకను అనేకులు నమ్మి, ఆ స్త్రీని చూచి – ఇక మీదట నీవు చెప్పిన మాటను బట్టి కాక, మా మట్టుకు మేము విని, ఈయన నిజముగా లోక రక్షకుడని తెలుసుకొని నమ్ముచున్నామనిరి. **యోహాను 4:40-42**

**6. శతాధిపతి :-**

యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను, భూమి వణికెను, బండలు బద్దలాయెను, సమాధులు తెరువబడెను, నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలోనుండి బయటికి వచ్చి ఆయన లేచిన తరువాత పరుశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగుపడిరి. శతాధిపతియు, అతనితో కూడ యేసునకు కావలియున్నవారును, భూకంపమును, జరిగిన కార్యక్రమములన్నింటిని చూచి, మిక్కిలి భయపడి – నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి.

**మత్తయి 27:50-54**

**స్వయం ప్రకాశుడగు భగవంతుని, కరతలా మలకము వలె ప్రత్యక్షము చేసుకొని, కృతార్థుడైనవాడు :**

ఈ అర్హత గలవారు, యేసు ప్రభువు వంటివారు మరెవ్వరూ లేరు. ఆయన దేవుని కుమారుడు. దేవునితోనే ఉంటారు. దేవునిని ఎవరు, ఎప్పుడు చూడరు. దేవుడు దహించు అగ్ని, సమీపించరాని తేజస్సులో ఉంటారు. దేవునితో ముఖాముఖి సంబంధముగలవారు యేసు ఒక్కరే!!

**దేవునికిని, యేసు ప్రభువునకును గల సంబంధం ఈ క్రింది మాటలలో చూడండి:**

ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను. **యోహాను 1:18**

తండ్రి – కుమారుని ప్రేమించుచున్నాడు గనుక, ఆయన చేతికి సమస్తము అప్పగించియున్నాడు.

**యోహాను 3:35**

కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను. తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో, అదేకాని, తనంతట తాను ఏదియు చేయనేరడు. ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును.... తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రతికించునో అలాగే కుమారుడును తన కిష్టము వచ్చినవారిని బ్రదికించును.

**యోహాను 5:19,21**

యేసుప్రభువు నకును, దేవునికిని మధ్యగల అవినా భావ సంబంధమును తెలుపుటకు ఇంకనూ అనేక వాక్యాలు న్నవి గాని, పై వాక్యాలు చాలునని తలంచుచున్నాను.

ఇందుమూలముగా తెలియవలసినదేమనగా– వజ్ర సూచికోపనిషత్తులో తెలియజేయబడిన నిజమైన బ్రాహ్మణుని లక్షణాలన్నియు, పరిపూర్ణముగా యేసు ప్రభువు లో కనబడుచున్నవి.

యేసుప్రభువే దివ్యబ్రాహ్మణుడై యుండగా ఆయన విదేశీ దేవుడని చెప్పేవారు, తెలియక చెప్పుచున్నారని నా భావం. యేసు ప్రభువు భౌతికంగా యూదాజాతిలో జన్మించారు. ఆయన తాను పుట్టిన వంశాన్ని, శరీర బాంధ వ్యాలను వదిలేసి, తనదైన ఆత్మీయ బ్రాహ్మణ వంశాన్ని స్థాపించారు. ఒకసారి ఆయన ఒకచోట ఉండగా – ఆయన తల్లి సోదరులు వచ్చారు. అప్పుడేమన్నారో చూద్దాము :

ఆయన జనసమూహములతో ఇంకను మాట

**తరువాయి భాగం 30వ పేజీలో**

6

# లోకంతీరు

దేవుడ్ని నమ్మకుండా ఇవన్నీ చెయ్యడం వల్ల దేవుడు సంతోషిస్తాడని ఎలా అనుకుంటారు? ఎందుకు జీవితాన్ని బరువుగా, భారంగా ఈడ్చుకుంటూ వెళ్తారు? ఏం సాధిస్తారు? దేవుడు పెట్టిన నియమ నిబంధనల్ని ధిక్కరించి ఏం సాధిస్తారు? ప్రపంచమంతా వెళ్ళేదారిలోనే వెళ్ళాలనుకోవటం, డబ్బు ద్వారా, చదువు ద్వారా, ఉద్యోగం ద్వారా, వ్యాపారం ద్వారా, పదవుల ద్వారా, ప్రజల ముందు గొప్ప పేరు సంపాదించుకోవాలను కోవటం, దానికోసం అష్టకష్టాలు పడటం, శారీరక శ్రమ, మానసిక వత్తిడి, అనుకున్నది జరగనప్పుడు జీవితం మీద విరక్తి కలగటం, ఇదంతా దేవుని ఆశీర్వాదం వలన వస్తుందా? యెహోవానుబట్టి సంతోషించుము ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము, నీవు ఆయనను నమ్ముకొనుము, ఆయన నీ కార్యము నెరవేర్చును. కీర్తనలు 37:4,5; యెహోవా యెదుట మౌనముగా నుండి ఆయన కొరకు కనిపెట్టుకొనుము. తన మార్గమున వర్ధిల్లువాని చూచి వ్యసనపడకుము. కీర్తనలు 37:7; యెహోవా కొరకు కనిపెట్టుకొనియుండుము, ఆయన మార్గము ననుసరించుము, భూమిని స్వతంత్రించుకొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును. కీర్తనలు 37:34 అని బైబిలు చెప్పే దాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోవడంలేదు.

అలా సీరియస్‌గా తీసుకోనప్పుడు, బైబిల్ చదవటం, చర్చ్‌కి వెళ్ళి వాక్యం వినడం అంతా నాటకం కాదా? అలా నటించటం కన్నా అన్యజనుల్లా జీవిచంటం ఎంతో ఉత్తమం.

క్రైస్తవులుగా ఉంటూ దేవున్ని హృదయపూర్వకంగా నమ్మకపోవడం వల్ల దేవుడు బాధపడడా? దేవుణ్ణి బాధపెట్టి మరలా తమ అవసరాల కొరకు దేవుని దగ్గరకు వెళ్ళడం సమంజసమా? ఎవర్ని సంతోషపెట్టడానికి ఇదంతా? కుటుంబాన్నా? సమాజాన్నా? రేపు మన జీవితానికి ఎలాంటి గ్యారంటీ లేదు. మన శరీరంలో ప్రాణం ఉన్నంత వరకే కదా – మన వైభవం. మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా! వారు ధనము కూర్చుకొందురు గాని అది ఎవనికి చేజిక్కునో వారికి తెలియదు. కీర్తనలు 39:6

ఈ ప్రపంచంలో దేవున్ని నమ్మని వారంతా ఏదో బ్రతకాలి కాబట్టి బ్రతుకుతున్నారు, చావలేక బ్రతుకుతున్నారు. దేవున్ని హృదయపూర్వకంగా నమ్మిన వారికి అసలు కష్టాలే రావు. ఎందుకంటే వారి ప్రతి కష్టాన్ని దేవునికి అప్పచెప్తారు కాబట్టి.

(నీ భారము యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును. నీతిమంతులను ఆయన ఎన్నడును కదలనీయడు. కీర్తనలు 55:22) దేవున్ని నమ్మినివారు ప్రత్యామ్నాయంగా లోకం మీద, మనుష్యుల మీద ఆధారపడాలి. అలా ఆధారపడే వాళ్ళకి ఏ మాత్రం మనఃశ్శాంతి ఉండదు. ఎప్పుడూ టెన్షన్స్‌తో చస్తుంటారు. దేవున్ని నమ్మిన వాళ్ళకి ఎలాంటి టెన్షన్స్ ఉండవు. ఎందుకంటే వాళ్ళ జీవితంలో ఏం జరిగినా అది దేవుని చిత్తప్రకారమే జరుగుతుంది. (మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు. కీర్తనలు 118:8) దేవున్ని నమ్మని వారి జీవితంలో ఏం జరిగినా దానికి వారే బాధ్యత వహించాల్సి వుంటుంది. యేసును నమ్మకపోవడం వలన కలిగే అనర్థాలకు దేవుడు ఏం బాధ్యత వహించడు. (నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము.

నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును. నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు. సామెతలు 3:5-7) మన తెలివితేటలు, జ్ఞానము, చదువు మన జీవితాన్ని సరైన మార్గంలో పెట్టడానికి ఏ మాత్రం ఉపయోగపడవు. మహాజ్ఞానియైన సొలొమోనుకు సైతం తన జ్ఞానం ఏమి ఉపయోగపడలేదు. కాబట్టి మనం ఎంచుకొనే మార్గం దేవునికి ఇష్టమైనదో కాదో మనమే బైబిలు ద్వారా సరిచూసుకోవాలి.

**(ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును.) సామెతలు 14:12.**

**(సశేషం)**

3

# మరుగైన ఇశ్రాయేలు పది గోత్రాలు

నేటి ఆఫ్ఘనిస్తాన్‌లోని ముఖ్య తెగవారు అయిన ఆసియా నైరుతి దిక్కున నివశించే ముస్లిం సోదరులు – తాము మరుగైన గోత్రాలవారమని చెబుతారు. వారు బెన్ని ఇశ్రాయేలీయులమని వారి వేషధారణలో చూపిస్తారు. నెబుకద్నెజరు రాజు వీరిని బబులోను నుండి “ఘర్” పర్వతాలకు వెళ్ళగొట్టిన తర్వాత అరేబియాలోని యూదులతో సంబంధాలు పెంచుకొని ముస్లిం మతం స్వీకరించారు. (కొన్ని రికార్డులలో వారిని బలవంతంగా ఇస్లాంలోకి మార్చారని చెబుతున్నారు.)

“ఖాయిమన్” అనే ఉన్నత జాతివాడు అరేబియాకు వెళ్ళి, తాను నలభై ఏడుతరాల క్రితం రాజైన సౌలు గోత్రికుడనని (బెన్యామీను) కనుగొన్నాడు. మహమ్మద్ ప్రవక్త అతనిని రాజుగా అభిమానించి మాట్లాడాడు. మహమ్మదీయు లకు సంబంధించిన వారని వ్రాశారు. మాల్కోమ్ వ్రాసిన “పర్షియా చరిత్ర” ప్రకారం (1815) ఖియాస్ క్రీ.శ. 662లో చనిపోయాడు. అప్పటికి ఆయన వయస్సు 87 సంవత్స రాలు. ఇప్పుడున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రముఖులందరు ఆయన వంశమునకు సంబంధించిన వారే! ఇప్పుడు వీరంతా అనుసరిస్తున్న “చట్టము” ఆశ్చర్యకరమైనదిగా... నాటి ఇశ్రాయేలీయులకు సంబంధితమై యున్నది. ఇప్పుడు నివశిస్తున్న “అఫ్రెడిస్” అనే కొండజాతి వారంతా ఎఫ్రామీ యుల గోత్రీకులై యున్నారని తెలియబడుచున్నది.

షిన్‌వారీయులు అని పిలువబడే వారంతా షిమోనీయులు. జజ్జీయులు అని చెప్పబడుచున్న వారందరు గాదీయులు. వీరంతా పది నుండి ఇరవై వేలమంది. మహావీరులై బెలూచిస్థాన్ నుండి కువైట్ వరకు ఒంటెలమీద తిరుగుచు, తాము బెన్యామీను గోత్రికులమని చెబుతారు. పాతకాలపు పెద్దలైన ఆఫ్ఘనిస్తాను వారు, తామెల్లరు ఇశ్రాయేలీయుల మరుగైన పదిగోత్రికులమని గొప్పగా చెప్పుకొనినప్పటికి భావితరము వారైన యవ్వనస్థులు మాత్రం మౌనముగా ఉంటారు. ఇప్పటి కాలపరిస్థితులలో అరబ్బులకును, ఇశ్రాయేలు రిపబ్లికులకును ఉండే వైరవ్యాలు వారి చేత అలా చేయిస్తున్నాయి.

ఉన్నత శ్రేణి హిందూ జాతివారును, బుద్ధులును స్కితియన్సు అని పిలువబడేవారు – ఇశ్రాయేలు పది గోత్రముల నుండి వచ్చినవారేనని “జి.మాన్” నిర్ధారించాడు. అతని ఉద్దేశ్యం ప్రకారం ప్రవాసులైన ఇశ్రాయేలు గోత్రికుల ద్వారా ప్రవేశించిన పాతనిబంధన గ్రంధమే బుద్ధమతముగా మారినది అని భావించిరి. బర్మా దేశములోని “కరీము”లు మరుగైన పదిగోత్రముల వారేనని, వారి శరీరాకారములు ఇశ్రాయేలీయులకు సంబంధింతమై వారి దేవుని పేరు “యవ్వా” (హీబ్రూదేవుడైన యెహోవా) తో పోల్చి చూచిరి. వారు ఉపయోగించే చిల్లంగితనము, సోదె చెప్పటం, ఇవన్నీ పాతనిబంధన కాలము నాటివై యున్నవి.

స్కితియనులు – చరిత్రలో ఈ ఇశ్రాయేలీయుల పది గోత్రాలు మరుగైన నాటనుండి వచ్చిరి. అంతకుముందు స్కితీనీయులు లేరు. కాబట్టి వీరిద్దరు ఒకరే అనే విషయము నిర్దేశించబడినది. అసలు అన్నిటికంటే నమ్మలేని నిజం ఏమిటంటే – ఈ ఇంగ్లీషువారే అసలైన పదిగోత్రముల వారని చెప్పటం. దాను గోత్రికులను “డెన్మార్కు” వాసులుగా గుర్తించారు. కొందరేమో తాతా డెన్మార్కువాసులను ఐరిష్ వారైన “డిదానం’ వారుగా గుర్తించారు. అసలు స్కితీనీయుల వలన స్కాట్ల్యాండు అనే పేరు వచ్చింది అని అంటారు. బి– రికా వలన బ్రిటన్ అనే పేరు (బి–రికా అంటే నిబంధన) వచ్చింది అన్నారు.

అస్సీరియాలోని ‘కుమార’ అనే జాతి ఈ పది తెగలను సూచిస్తుంది. దాను – డెమిజ్ – డూనుబ్ – డైన్ పర్ – అను నదుల పేర్లు ఈ గోత్రములకు సంబంధించినవి. గోత్రమూలము దాను అయి ఉన్నది.

ది ఆంగ్లో – ఇశ్రాయేలు ఒకటే అని చట్టము

లేక సూత్రము. రైట్స్ ఆఫ్ ది కింగ్‌డమ్ అనే గ్రంధములో 'జాన్ సాండ్లర్' అనే అతను ఓరియంటల్ లిటరేచర్ చదువుతూ రూపించిన గ్రంధములో ఇంగ్లీషు చట్టము ఇశ్రాయేలు నుండి వెలువడింది అని వ్రాశారు. సాట్లర్ ఫిన్‌షియాలోని జిరెట్, అనాక్ అనే పదాలు టిన్, లెడ్ అనబడు రెండు లోహములకు మూలమైన దేశమునకు గుర్తుగా చెప్పాడు. ఇశ్రాయేలీయులు, ఫినీషీయులు బ్రిటనుకు రాజైన సొలోమోను కాలములో వచ్చేవారని అయితే క్రీ.పూ. 720లో వారి కష్ట కాలములో బ్రిటన్‌కు వలస వచ్చారని 'సాట్లర్' నమ్మాడు. ఆ సమయములో మనష్షే బెనీ ఇశ్రాయేలీయులకు సరైన సహాయము అందించవలసినదను సమాచారము 'సాట్లర్' సంపాదించాడు.

1757 – 1824లో రిచర్డు సహోదరులు ఆంగ్లో ఇశ్రాయేలు విప్లవమునకు దారి చెప్పారు. ఆ సమయములో 11 సంవత్సరములు "ఆస్సాలక"లో ఉండి వచ్చిన వ్యక్తి తాను రాజైన దావీదు వంశస్తుడనని చెబుతూ త్వరలో 'హోలీ ల్యాండ్' లో ఇశ్రాయేలీయులకు ఏర్పడబోయే రాజ్యమునకు రాజునవుతానని చెప్పేవాడు. తను చెబుతున్న విషయాన్ని బలపరిచే 15 డాక్యుమెంట్సు చూపేవాడు. అతని అనుచరులు గొప్ప ఉద్యోగములు చేస్తూ పార్లమెంటు సభ్యులై ఉన్నారు అని విడమరచి చెప్పాడు. 19వ శతాబ్ది మధ్యలో ఈ విషయం ఊపందుకొన్నది.

1870 మెక్ – వినోద్దు పురాతన జహక చరిత్ర అని ఒక పుస్తకం వ్రాశాడు. దానిలో (1870) జపాను ప్రజలు మరుగైన ఇశ్రాయేలు పదిగోత్రములవారని వ్రాశాడు. ఇశ్రాయేలు రాజులలో ఆఖరివాడైన హోషేయ క్రీస్తు పూర్వం 720లో చనిపోయాడని చెబుతూ, జపానులోని మొదటి రాజు క్రీస్తుపూర్వం 730లో ఓసీ – అని చెప్పాడు. ఈ రెండు దేశాలలోని పూజారుల వస్త్రధారణ, కొన్ని సంగీత సాధనములు ఒకటిగానే ఉన్నాయని, కొన్ని మత విషయాల లో ఒకే ఆరాధన, పరిశుద్ధ స్థలము, అతి పరిశుద్ధ స్థలమును కలిగివున్నాయి అని చెప్పాడు.

జపానులోని 'యమటో' జిల్లాలో గోషేను, మనష్షే ఉన్నవని చెప్పుకొన్నారు. అయితే ఈ పేర్లు జపాను దేశానికి చెందినవి కావని మనకు తెలుస్తున్నది. ఇక్కడికి దగ్గరలో ఒక దేవాలయము ఉంది. దావీదు గుడి అని రాసి ఉంది.

ఇక్కడ ఒక కథ వాడుకలో ఉన్నది. క్రీస్తు పూర్వం 3వ శతాబ్దములో ఆసియా ఖండము వెనుక నుండి కొంత మంది ఇచ్చటకు వచ్చారు. ఇక్కడ జపానులో వారికి బాగానే సాగింది. ఇచ్చట 1500 సంవత్సరాల పురాతనమైన ఓ పలకమీద ఇశ్రాయేలు అని చెక్కడము దొరికింది.

1930లో ఓయతి అనే జపాను విద్యార్థి "జపాను – జపానీయుల మూలము" అనే పుస్తకం వ్రాశాడు. 'మికాండో' అనబడే జపాన్ రాజు 'గాదు' గోత్రము నుండి వచ్చాడని చెప్పాడు. జాపాన్‌లోని వీరుల జాతికి చెందినవారు – వారి యొక్క పితరులు క్రీ.పూ. 660లో పశ్చిమ ఆసియా నుండి వచ్చారని చెబుతారు. వారు వచ్చినపుడు వారి వస్త్ర ధారణ అష్షూరీయులదై ఉండెను. వీరు సామారీయులు అని చెప్పుకొంటారు. ఈ పేరు ఖచ్చితముగా 'సమరియ' లో నుండే వచ్చినదే గదా! అక్కడ నుండే ఈ పది గోత్రములు చెరపట్టబడ్డారు. వీరి ఆచార వ్యవహారాలన్నీ సమరియులవే! పైగా జ్యేష్ట సంతానమును ప్రతిష్టించడము కూడా!

ఆరు కోణముల నక్షత్రమును అలాన్ కణలో ఉపయోగిస్తారు. 'అయిను' అనబడే తెల్లరంగు జపనీయుల భాష కూడా జపానుకు సంబంధించినది కాదు. వీరు ఈ పదిగోత్రికులు అని చెబుతారు. ఇప్పటి జపాన్ వాసులైన యూదులు కూడా వారు మరుగైన పది గోత్రముల వారిమని చెబుతారు.

ప్రస్తుత ఇశ్రాయేలు దేశానికి మూడవ ప్రెసిడెంటు అయిన ఇజ్జాకు బెన్ జివి రచించిన 'చెరపట్టబడి విడిపించిన' అనే గ్రంధములో (1957) అష్షూరు రాజు ఇశ్రాయేలు పది గోత్రీయులను బంధీలుగా తీసుకొని పోయినప్పటి నుండి 'కుర్దిస్తాన్' లోని పర్వతములలో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారని వ్రాశాడు. బబులోను తల్మాద్ వ్రాయబడిన జుదియో ఆరమన్ భాషనే వారు ఉపయోగిస్తున్నారు.

**(సశేషం)**

# నేను క్రీస్తును పోలి నడుచు......

శ్రీమతి ఆలూరు నిర్మలా మాత్యూస్, ఒంగోలు

| **యేసుక్రీస్తు** | **పౌలు** |
| --- | --- |
| **1.** యేసు తన వాడుక చొప్పున విశ్రాంతి దినమున సమాజ మందిరమునకు వెళ్ళి బోధించుచుండెను. లూకా 4:16 | **1.** పౌలు తన వాడుక చొప్పున విశ్రాంతి దినమున సమాజ మందిరమునకు వెళ్ళి బోధించుచుండెను. అపో.కా. 17:2 |
| **2.** యేసయ్య వస్త్రపు చెంగు ముట్టిన వారందరు స్వస్థత పొందిరి. మత్తయి 14:36 | **2.** పౌలు శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను, నడికట్లు అయినను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. అపో.కా. 19:12 |
| **3.** పేతురు అత్త జ్వరముతో పడియుండగా ఆమె చెయ్యి ముట్టగా జ్వరము ఆమెను విడిచెను. మత్తయి 8:14 | **3.** పొప్లి తండ్రి జ్వరము చేత, రక్తబేది చేత బాధపడుచుండగా ప్రార్థన చేసి అతనిమీద చేతులుంచి స్వస్థపరిచెను. అపో.కా. 28:8 |
| **4.** యేసు చనిపోయిన లాజరును, నాయీను విధవరాలి కుమారుని యాయీరు కుమార్తెను బ్రతికించెను. యోహాను 11:43,44 ; లూకా 7:11-15 ; లూకా 8:49, 53-55. | **4.** పౌలు చనిపోయిన ఐతుకును బ్రతికించెను. అపో.కా. 20:9,10 |
| **5.** యేసు యూదుల అధికారియైన నికోదేముతో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని దేవుని రాజ్యము చూడలేడని చెప్పెను. యోహాను 3:1-3 | **5.** పౌలు చెరసాల నాయకునితో - ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును, నీ ఇంటివారును రక్షణ పొందుదురని చెప్పెను. అపో.కా. 16:27-31 |
| **6.** నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొని నా యెడల నా ప్రేమయందు నిలిచియుందురు. యోహాను 15:19 | **6.** నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరు నన్ను పోలి నడుచుకొనుడి. 1కొరింథి 11:1 |
| **7.** చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమ పరచితిని. యోహాను 17:4 | **7.** మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని. విశ్వాసమును కాపాడుకొంటిని. 2తిమోతి 4:7 |
| **8.** ఈయన యందు మరణమునకు తగిన నేరము నాకు కనబడలేదని పిలాతు ముమ్మారు చెప్పెను. లూకా 23:4,14,22 | **8.** ఈయన మరణమునకు తగిన నేరము చేయలేదని అధికారులు ముమ్మారు చెప్పిరి. అపో.కా. 23:29 ; అపో.కా. 25:25 ; అపో.కా. 26:31. |
| **9.** ఒక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి విరిచి తాను, తన శిష్యులు భుజించిరి. 2కొరింథి 11:23 | **9.** ఒక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి తాను, తనతోనున్న వారు భుజించిరి. అపో.కా. 27:35,36 |
| **10.** ముమ్మారు ప్రార్థించెను. సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగిపోనిమ్ము. అయినను నా ఇష్ట ప్రకారము కాదు, నీ చిత్త ప్రకారమే కానిమ్ము అనెను. (కాని ప్రార్థన అంగీకరింపబడలేదు.) మత్తయి 26:39-44 | **10.** ముమ్మారు ప్రార్థించెను. ఈ ముల్లు నా యొద్ద నుండి తొలగిపోవలెనని వేడుకొనెను. (కానీ ఆ ప్రార్థన అంగీకరింపబడలేదు.) 2కొరింథి 12:7-9 |

**(సమాప్తం)**

సాక్ష్యము

# ఓ పేదా! ఓటమి నీదా?

బి.ఎ. విజయం. బేస్తవారిపేట

ప్రియులు,

కె. సామ్యేలు రాజేంద్ర గారికి,

ఎడిటర్, హన్నాకృప, ఒంగోలు.

అయ్యా!

ఇందు వెంటగా నా సాక్ష్యాన్ని పంపుతున్నాను. ఆ కృపగల దేవుడు పేదనైన నా జీవితంలో చేసిన మేళ్ళు, అద్భుతాలు అబ్బో! కోకొల్లలు. వాటినన్నింటిని గుర్తుచేసు కుంటూ ఆ దేవదేవునికి కృతజ్ఞతలు చెల్లించాలంటే నా వయస్సు చాలదు సరికదా, నా ఆయుష్షునంతా వెచ్చించినా నేను ఇంకా ఆయనకు ఋణపడి ఉంటాను.

కనుక స్వస్థత పొందిన పదిమంది కుష్టురోగుల విషయంలో "ఆ తొమ్మండుగురు యెక్కడ?" అనే ప్రశ్నను నేను కూడా ఎదుర్కొనకూడదు అనే తలంపుతో ప్రభువు నాకు చేసిన మేళ్ళలో కొన్నింటినైనా ఇతరులతో పంచు కోవాలనే తలంపు కలిగి ఈ సాక్ష్యాన్ని పంపుచున్నాను.

ఇలాగే ప్రభువు నా జీవితంలో చేసిన అనేక మేళ్ళను ప్రతినెలా మీ పత్రిక ద్వారా సాక్ష్యమిస్తూ ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుచూ నా శేషజీవితాన్ని గడపాలని ఆశిస్తున్నాను. దయతో అంగీకరించగలరు.

ఇట్లు

వందనములతో బొప్పూరి ఎ. విజయం

అది 1963వ సంవత్సరం ఆగష్టునెల 27వ తేదీ సోమవారం ఉదయం, సమయం సుమారు ఎనిమిది గంటలు కావస్తుంది. మా తండ్రిగారైన బి.యం.సమూయేలు గారు మరణంతో పోరాడుచున్నాడు. ఆదివారం రాత్రంతా ఆయన పరిస్థితి అంతే! కంబం గవర్నమెంటు ఆస్పత్రి డాక్టరు జేమ్సుగారు, పాపాయిపల్లె వాసులు డా॥ చల్లగాలి పాల్‌గారు, మూడవవానిగా బేస్తవారిపేట వాస్తవ్యులు డా॥ ఫ్రాన్సిస్ కుమార్ గారు - ఈ ముగ్గురు రాత్రంతా చాలాసేపటి వరకు ఆయనకు పరిచర్య చేసస్తూనే ఉన్నారు. రాత్రి 2 గంటలకు డా॥జేమ్సుగారు వెళ్తూ పెద్దలను కొందరిని పిలచి "నమ్మకం లేదు. అయినా జాగ్రత్తగా కనిపెట్టి ఉండండి" అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ మాట విన్నప్పటి నుండి మా తల్లిగారి దుఃఖాన్ని ఆపటం ఎవ్వరి వల్ల కాలేదు. రేపటి నుండి నాకు తండ్రి ఉండడు కదా! అనే భావన నన్ను మరీ కృంగదీసింది.

మా నాన్నగారు ఇటుగా తిరిగి పండుకొని నా చేతిని ఆయన చేతిలోనికి తీసుకొని గట్టిగా పట్టుకొని "బాబు, నేను చనిపోతున్నానని బాధపడవద్దు. ఎందుకంటే పుట్టిన ప్రతివాడు తప్పక చావవలసిందే. ఈ మరణము అన్నది తాత్కాలిక ఎడబాటు మాత్రమే! కానీ శాశ్వతం మాత్రం కాదు.

ఎంత పెద్ద వాక్యాన్నైనా సరే ఒక చిన్నచుక్క (ఫుల్ స్టాప్) తాత్కాలికంగా కొంతసేపు ఆపగలదేమో కానీ, శాశ్వితంగా ఆ వాక్యాన్ని నిలువరించలేదు. అంతేకాదు, అంతపెద్ద వాక్యాన్ని నిలుపగలిగిన ఆ చిన్న చుక్కే అంతే పెద్దదైన లేక అంతకంటే పెద్దదైన మరియొక వాక్యాన్ని ప్రారంభించటానికి నాంది పలుకుతుంది. అంతేకాని పూర్తిగా నిలుపుదల చేయలేదు. అలాగే తల్లిదండ్రులమైన మేము నీకంటే ముందుగా పిలువబడి పరమతండ్రి సన్నిధికి చేరవలసి వస్తే, ముందుగా నేను చెప్పినట్లు మా చావు మరియొక గొప్ప ఆదరణకు నాంది కావొచ్చు. అలాగే ఈ రోజు నేను చనిపోయినంత మాత్రాన నా చావు మిమ్మల్ని తండ్రి లేనివారిగా చేయలేదు సరికదా, నా కంటే శ్రేష్ఠుడు సర్వాధికారియైన పరలోకపు తండ్రి మీకు తండ్రిగా ఉంటూ మీ సమస్త అక్కర్లను తీరుస్తాడు" అంటూ ఇంకా ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూనే కన్నుమూశాడు. అవే నాకు చివరి మాటలు. ఆ తర్వాత నా తండ్రి స్వరం వినే భాగ్యం నాకు కలుగలేదు.

నా తండ్రి జీవించినంతకాలం నేను బాబునే! నాకు ఊహ తెలిసినప్పటినుండి నాకు ఒక పేరు ఉన్నప్పటికీ (అది కూడా ఆయన పెట్టిన పేరే!) "బాబు" అని మాత్రమే పిలిచాడు కానీ ఏనాడు పేరు పెట్టి పిలువలేదు. పెద్దవాడనై బేస్తవారిపేట గ్రామంలో ఉన్న ఎ.బి.యం. టీచర్సు ట్రైనింగు స్కూల్లో ఉద్యోగం ఉన్నప్పటికి నేను ఆయనకు బాబునే! నాకు నేను దొరబాబునే అంతే! అది ఒక దర్పం. కానీ, ప్రతి మానవునికి జీవితంలో తప్పక ఒక చీకటి దినం ఉంటుందని వేదాంతులు చెప్పినట్లుగా నా జీవితంలో కూడా ఒక చీకటిదినం రానే వచ్చింది. అదే నేను నా తండ్రిని పోగొట్టుకున్న దినం. అదే నా దొరబాబు తనం మసిబారిన దినం.

తండ్రిని పోగొట్టుకునే రోజుకు జీవితమంటే ఏమిటో పూర్తిగా తెలియదు. అప్పటికి ఇంకా పెళ్ళికూడా కాలేదు. అప్పుడప్పుడే జీవితంలోకి తొంగి చూస్తూ జీవితపు ఓనమాలు దిద్దుకుంటున్నప్పుడే అనుకోకుండా ఒక ఉపద్రవం వచ్చిపడింది. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు – రాష్ట్రంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరిగిపోతూ ఉంది. వీరందరికి ఉద్యోగాలు కల్పించటం చాలా అసాధ్యం. కనుక ట్రైనింగు స్కూళ్ళను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయించుకుంది. దాని ఫలితంగా ప్రకాశం జిల్లా బేస్తవారిపేట గ్రామంలో ఎ.బి.యం. టీచర్సు ట్రైనింగు స్కూల్లో పనిచేస్తూ ఉన్న నేను గుంటూరు జిల్లా బాపట్లలోని ఎ.బి.యం. ఉన్నత పాఠశాలకు బదిలీ చేయబడినాను. మా తండ్రిగారు ఇక్కడి గ్రామీణ ప్రాంతాలలో సువార్తికునిగా ఉన్నందున మేము ఆర్థికంగా చాలా బలహీనులము. అందువల్లనే బాపట్లకు వెళ్తూ ఒక చెక్కపెట్టె, ఒక నులకమంచము, చిన్న ట్రంకు పెట్టె, వంటసామానులు ఉన్న ఒక గోనెసంచి మాత్రమే తీసుకొని వెళ్ళాను. అదే నా ఆస్థి. ఈ సామాన్లతో పాటు నేను, నా భార్య, ఇద్దరు పిల్లలను తీసుకొని మా తల్లిగారు ఇచ్చిన ముప్ఫై రూపాయలతో బాపట్ల చేరాను.

అప్పుడు బాపట్ల హెడ్మాస్టరు గారైన శ్రీ.పి. ఆశీర్వాదం గారి దగ్గరకు వెళ్తే "హయ్యర్ గ్రేడ్ హాస్టల్లో రూములు అన్నీ ఖాళీగా ఉన్నాయి. నీకు ఇష్టమైతే ఒక రూములో ఉండు" అన్నారు. అలాగే ఒక్క రూములో చేరి క్రొత్త ఊళ్ళో నూతన సంసారం ప్రారంభించాను. ఆ ఊళ్ళో మొట్టమొదటగా మమ్ములను చూచి పలకరించి మాకు తగిన పరిచర్యలు చేసిన యువకుడు శ్రీ.యం.జాకబ్‌గారు. (ప్రస్తుతం ఆయన బాపట్లలో లాయరుగా ప్రాక్టీసు చేస్తున్నారు.) ఆయనతో పాటు వారి అన్నగారైన శ్రీ.యం.జి. సుందరరావు గారు, వారి కుటుంబం బాపట్లలో మమ్ముల ఆదరించిన వారిలో ముఖ్యులు. వారిని మేము ఎప్పుడు మరచిపోలేము. ఆ రాత్రి హాస్టలు గదిలోనే నిద్రించాము. బాపట్ల చేరేసరికి మా అమ్మగారు ఇచ్చిన ముప్ఫై రూపాయలలో ఛార్జీలకు, దారి ఖర్చులకు పోను ఇక మిగిలినది కేవలం పన్నెండు రూపాయలు మాత్రమే! పైకి గంభీరంగా కన్పిస్తూ ఉన్నా, పరిచయస్తులు ఎవ్వరూ లేని ఊళ్ళో నెల రోజులు ఎలా జీవించాలి? నెల గడిస్తే కానీ మళ్ళీ జీతం రాదు. అప్పటి వరకు జీవించటం ఎలా? అనే సమస్య మాత్రం నన్ను పీడిస్తూనే ఉంది. ఇక నా భార్య పరిస్థితి చూస్తే ముఖము నిండా దిగులు, గుండెల నిండా దాచుకోవాలన్నా దాచుకోలేని బాధ. మనస్సులో అనేక ప్రశ్నలు. చివరకు ఆపుకోలేక "ఈ పన్నెండు రూపాయలతో ఎలాగండీ నెలంతా జీవించటం?" అంటూ నా వైపు చూచింది. "ఎలా జీవించాలని ఇంత దూరం వచ్చాము?" అంటూ మౌనంగా రోదిస్తూ కూర్చుండిపోయింది. ఆ మొదటి రాత్రి అలా గడిచిపోయింది.

ఉదయాన్నే పిల్లలకు తినటానికి ఏదైనా తెద్దామని చీలు రోడ్డులో ఉండే పాకలాంటి హోటలుకు వెళ్ళాను. హోటలు యజమానిని "పిలిచి ఇడ్లీ ఎంతండీ?" అని అడిగాను. "పదిపైసలు" జవాబు. ఇరుకులో విశాలత వలె ఆ జవాబు నాకు చాలా సంతృప్తి నిచ్చింది. ఒక రూపాయి ఇడ్లీలు తీసుకొని ప్రక్కనే ఉన్న కాంతారావు కొట్లో బియ్యం, ఉప్పు, పప్పు లాంటివి కొద్దికొద్దిగా తీసుకొని వెళ్ళి ఇంట్లో

ఇచ్చాను. ఇక మిగిలింది ఐదు రూపాయలు మాత్రమే!

పదిగంటలకు స్కూలుకు వెళ్ళి స్కూల్లో జాయిన్ అయ్యాను. అందరు ఆప్యాయంగా పలుకరించాడు. స్కూలు కైతే వెళ్ళానే గాని మనసంతా అల్లకల్లోలంగా ఉంది. ఏవేవో ఆలోచనలు. చివరికి సాయంకాలం హెడ్మాస్టరుగారిని అడిగి జీతం వస్తే తిరిగి ఇస్తానని చెప్పి యాభై రూపాయలు చేబదులు తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. అప్పటికి నా మనసు కొంత నెమ్మదించింది. నేను అలా ఆలోచిస్తూ ఉండగానే మా స్కూల్లో పనిచేస్తున్న శ్రీ యం. ధర్మదాసు వచ్చి "మాస్టరుగారు మిమ్మల్ని హెడ్మాస్టరు గారు పిలుస్తున్నా రండీ!" అని చెప్పాడు. వెదకబోయిన తీగ ఎదురు వచ్చినట్లు హెడ్మాస్టరు గారే పిలుస్తున్నారు అనుకుంటూ వెంటనే ఆయన గదికి వెళ్ళాను. హెడ్మాస్టరు గారు నన్ను చూడగానే "మాస్టరు గారు! మీ ట్రావెల్ బిల్ ఎంతో రాశీదు ఇస్తే డబ్బులు ఇస్తాను" అన్నారు. "సరే!"అని చెప్పి స్టాఫ్‌రూంలోకి వెళ్ళి కూర్చున్నాను.

ట్రావెల్ బిల్లు అంటే ఏంటో తెలియదు. ఏమి వ్రాయాలో తెలియదు. ఆలోచించి... ఆలోచించి సరే! మనకు ప్రయాణంలో అయిన ఖర్చు ఎంత అయితే అంత వ్రాసి ఇస్తే సరిపోతుంది కదా! అని నిర్ణయించుకొని, ప్రయాణంలో అయిన ఖర్చు 18రూ. అలాగే వ్రాసి హెడ్మాస్టరు గారికి ఇచ్చాను. ఆ బిల్లు చూచిన హెడ్మాస్టరుగారు వెంటనే ఆ స్కూల్లో రైటరుగా పనిచేస్తూ ఉన్న శ్రీ కళ్యాణం రాధాకృష్ణ మూర్తి గారిని పిలిచి "మాస్టరు గారు ట్రావెల్ బిల్ ఇచ్చారు, చూడండీ!" అంటూ నేను ఇచ్చిన బిల్లును ఆయనకు చూపించారు. రాధాకృష్ణమూర్తి గారు నేను వ్రాసి ఇచ్చిన బిల్లును చూచి చిన్నగా నవ్వి, హెడ్మాస్టరు గారితో ఏదో మాట్లాడిన తరువాత ఆయనే ఒక బిల్లు తయారు చేసి రెవెన్యూ స్టాంపు అతికించి ఆ స్టాంపు పైన సంతకం చేయమని నాకు ఇచ్చారు. ఆ బిల్లును చూడగానే ముందుగా అదిరిపోయాను. ఆ బిల్లు మొత్తము 500రూ. లారీ బాడుగ, సామాన్లు ఎత్తుటకు, దించుటకు- కూలీ ఛార్జీలు, ప్రయాణపు ఖర్చులు వెరసి 500రూ. ఆ బిల్లుపై సంతకం చేసి ఇస్తే హెడ్మాస్టరు గారు 500రూ. నా చేతిలో ఉంచారు.

నిజానికి అప్పుడు అంటే 1971వ సంవత్సరంలో నా జీతం బేసిక్ 146రూ. డి.ఎ. 104రూ. మొత్తం 250రూ. మాత్రమే! కానీ ప్రస్తుతం నేను తీసుకుంటున్న బిల్లు 500రూ. అంటే రెండు నెలల జీతం అన్నమాట. పరిచయస్తులు ఎవ్వరు లేని క్రొత్త ఊరిలో ఎలా జీవించాలి? అని గత రాత్రంతా నేను, నా భార్య పడిన వేదనలకు ప్రతిఫలంగా ప్రభువు మాకు ఈ విధంగా మార్గము తెరిచాడు. ఇంటికి వెళ్ళి నా భార్యకు ఆ డబ్బును చూపించినపుడు ఆమె ముఖములో గోచరిస్తున్నది ఆనందమా? ఆశ్చర్యమా? లేక అపనమ్మకమా? ఈనాటికీ నేను ఊహించలేక పోతున్నాను. విషయమంతా ఆమెకు చెబుతుండగానే ఆమె కళ్ళ వెంట కన్నీరు ధారలైపోతుంటే అనుకోకుండా నా కళ్ళు కూడా చెమ్మగిల్లినవి.

వెంటనే ఇద్దరము మోకరించి కన్నీటితో ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించిన పిమ్మట ఎప్పుడైతే మా కన్నీరు కారిందో అప్పుడు కాని ఈ దీనుడికి ప్రభువు మాటలు గుర్తుకురాలేదు. "ఇదిగో, నేను నీకు తోడైయుండి, నీవు వెళ్ళు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు.... నేను నీతో చెప్పినది నెరవేర్చు వరకు నిన్ను విడువను" (ఆది 28:15) అని మన ప్రభువు యాకోబుతో చెప్పిన మాటలు అక్షరాల నా పక్షముగా నెరవేరినవి - అని అప్పుడు గాని గ్రహించలేక పోయాను. అలాగే మా తండ్రిగారు మరణిస్తూ "నేను చనిపోయినంత మాత్రాన నా చావు మిమ్మల్ని తండ్రి లేని వానిగా చేయలేదు సరికదా, నా కంటే శ్రేష్ఠుడు, సర్వాధి కారియైన పరలోకపు తండ్రి మీకు తండ్రిగా ఉంటూ మీ సమస్త అక్కరలను తీరుస్తాడు" అన్నమాటలు నా నిజ జీవితములో కూడా ఎలా ప్రతిక్షేపించబడి ఋజువయ్యాయో స్వతహాగా అనుభవించి గ్రహించిన తరువాత, నిశ్చయంగా దేవుడు మనల్ని ఎన్నడు మరచిపోడు అని నిర్ధారించుకున్న తర్వాతే - నిబ్బరంగా పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నాను. ఓ పేదా! ఓటమి నీదా? అని.



!

# ఫాదర్ హెయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

హెయ్యరు గారు వచ్చి, వారి మధ్య మరలా ఆరాధనలు జరిపించుట వారికెంతో సంతోషమును కలిగించినది. తనకు లభించిన ప్రేమాదరణలకు ఎంతగానో మురిసిపోయినాడు. కెల్లీ గారి సేవలను అభినందించినాడు. ఇట్లుండగా గురజాలలో కలరా వ్యాధి ప్రబలముగా వ్యాప్తి చెందుతున్న వార్త విని కంపించిపోయినాడు. ఒకవేళ కలరా వలన తనకు మరణము సంభవించినచో గుంటూరులోని తన ఆప్తులలో ఎవరెవరికి కబురు చేయవలయునో ఆ వివరములను గూర్చిన కొన్ని అడ్రసులను కెల్లీ గారికి తెలియ జేశాడు. మరియు తన సమాధి మీద వ్రాయవలసిన మాటలను కూడా తెలియజేశాడు. ఏమనగా,

'ప్రపంచ పౌరుడు హెయ్యరు
యూరప్‌లో జన్మించి, అమెరికాలో
పాస్టరు, ఇండియాలో మిషనరీ
సముద్రములో మృతినొందెను.'

ఈ పద్యము తన మనోగతమును తెలిజేయు చున్నది. ప్రపంచ పౌరసత్వమును ఆ దినములోనే ఊహించి నాడు మన హెయ్యరు దొరగారు.

పల్నాడులో పని ముగించుకొని గుంటూరు వచ్చి, యునాంగెస్టు గారిని పరామర్శించినాడు. కొన్ని దినములు గుంటూరులో గడిపి రాజమండ్రికి ప్రయాణమైనాడు. డిసెంబరు 1, 1869న రాజమండ్రి చేరినాడు. ఆయన రాజమండ్రి వచ్చు సరికి సంఘములో చాలా మార్పులు జరిగినవి. గ్రానింగ్ దొరగారు గుంటూరు విడిచి వెళ్ళినారు. స్నైడల్ గారు 1859లో కలరా వ్యాధివలన ఇండియాలోనే మరణించినారు. కెల్లీ గారిని గురజాలలో నియమించినారు. మిషనరీ ఆడమ్ లాంగ్, ఆయన ఇద్దరు కుమారులు మశూచి వ్యాధి సోకి మరణించినారు. ఎంత దుఃఖకరము! అది అమెరికాలో అంతర్యుద్ధము జరుగుచున్న కాలమగుటచే ఇండియాకు వచ్చు ఆర్థిక సహాయము తగ్గిపోయినది. అట్టి క్లిష్ట పరిస్థితులలో యునాంగెస్టు ఒక్కడే ధైర్యముతోను, సామర్థ్యముతోను సంఘమును నడిపించినాడు. మన సంఘస్థులను దొంగిలించుచున్న బ్రదరన్ మిషను వారిపై విరుచుకుపడినాడు. తగిన ఆర్థిక సహాయమందక పోవుట వలన మన పాదిరి గారు, పంతులు గారు చర్చి మిషనరీ సొసైటీ వారికి బదిలీ చేయబడి, ఆరు నెలల నుండి వారి దగ్గరే జీతములు తీసుకొనుచుండిరి. ఈ బదిలీపై మండి పడిన హెయ్యరు గారు ఎంతో కష్టముతో కొంత ధనమును సమకూర్చి, చర్చి మిషనరీ సొసైటీ వారు చెల్లించిన ఆరు నెలల జీతము మొత్తమును వారికి చెల్లించివేసి, బదిలీని వెంటనే రద్దు పరచినాడు. రాజమండ్రి పొలమును తిరిగి లూథరన్ సంఘములో చేర్చినాడు. మాతృసంఘము విచ్ఛిన్న మైపోవుట హెయ్యరుకు ససేమిరా ఇష్టము లేదు. తన సంఘమును గూర్చిన ఆసక్తి ఆయనను భక్షించినది. ఆయన కట్టిన పునాదిమీద వేరొకరు మరియొక సంఘమును కట్టుట సహించలేకపోయినాడు (రోమా 15:20). క్రీస్తు నామ మెరుగని చోట్లలో సువార్త ప్రకటింపవలెను గాని, అప్పటికే క్రీస్తును ఎరిగినవారిని గలిబిలి చేయకూడదని హెచ్చరించి నాడు. గుంటూరు పని బాల్టిమోర్ కేంద్రముగా గల బోర్డు ఆఫ్ ఫారిన్‌మిషన్స్ యొక్క జనరల్ సినడ్ ఆధ్వర్యములోను, రాజమండ్రి పని ఫిలదెల్ఫియా కేంద్రముగాగల బోర్డు ఆఫ్ ఫారిన్ మిషన్స్ యొక్క జనరల్ కౌన్సిల్ ఆధ్వర్యములోను జరుగుతుంది.

### 9. రాజమండ్రి ప్రాంతములో సేవ

హెయ్యరు గారు రెండవ సారి ఐరోపా వెళ్ళినప్పుడు (1858) రాజమండ్రిలోని లూథరన్ సంఘమును చర్చి మిషనరీ సొసైటీ వారికి బదిలీ చేశారన్న వార్తవిని ఖిన్నుడై నాడు. ఉన్నపాటున మనుమరాలిని బంధువుల దగ్గర వదిలి అమెరికా వెళ్ళినాడు. పెన్సిల్వేనియా మినిస్టీరియం యొక్క మహాసభ రీడింగ్ పట్టణములో జరుగుచున్నది. వెంటనే హెయ్యరు ఆ మహాసభలో ప్రవేశించి, రాజమండ్రి

సంఘమును బదిలీ చేయుటను ఆపించాడు. అప్పటికి ఆయన వయస్సు 77 సంవత్సరాలు. వయోభారమును కూడా లెక్కచేయక అష్టకష్టాలు పడి ఇండియాకు తిరిగి వచ్చినాడు. ఇది కేవలము రాజమండ్రి సంఘము కోసము చేసిన గొప్ప త్యాగము.

క్రీ.శ. 1842 – 1870 మధ్య జీవన వ్యయం ఎంతగానో పెరిగింది. పైగా అమెరికా అంతర్యుద్ధ కారణముగా అక్కడ నుండి వచ్చే ఆదాయము గణనీయంగా తగ్గినది. ఇండియాలో ఖర్చులు పెరిగాయి. మిషనరీ ఒక్కొక్కరికి సంవత్సరమునకు ఇచ్చే జీతం 500 డాలర్లు సరిపోవుట లేదు. వారికి కనీస సౌకర్యములు ఉండాలని, ముఖ్యముగా ప్రతి మిషనరీకి ఒక బల్ల, టేబులు, రెండు కుర్చీలు, మంచము, ఒక చెక్క పెట్టెను ఉచితముగా అందజేయవలయునని హయ్యరు తన నివేదికలో సూచించినాడు. రాజమండ్రిలోని మిషను కాంపౌండుకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేయించవలెనని పట్టుబట్టాడు. గతములో చర్చి మిషనరీ సొసైటీ వారు కాంపౌండు మరమ్మత్తులకు చేసిన ఖర్చులను హయ్యరు వారికి చెల్లించి వేశాడు. రాజమండ్రి పరిసర ప్రాంతములలోని క్రైస్తవ కుటుంబాలను దర్శించినాడు. క్రైస్తవ మతమును స్వీకరించవలెనను ఆశ, నిరీక్షణ కలవారిని కూడా దర్శించి, వారిలోని ఆసక్తిని, విశ్వాసమును బలపరచి వారికి బాప్తీస్మమిచ్చినాడు. ఈ కార్యము నిమిత్తము ధవళేశ్వరము, పెద్దాపురము, గౌరీ పట్టణము, జేగూరుపాడు, మురమండ మొదలగు గ్రామములలో పర్యటించి, వారి వారి గ్రామములలో సంఘ స్థాపన కార్యక్రమములకు అంకురార్పణ చేశాడు – మన మిషనరీ హయ్యరు దొరగారు.

అప్పటికే గ్రానింగ్ దొరగారు ఐదుగురు ఉపాధ్యాయులను, జోసఫ్, పాలస్ అను ఇద్దరు కేటికిష్టులను తయారుచేశారు. వీరితో పాటు తన దగ్గరే తర్ఫీదు పొంది, రాజమండ్రికి మిషనరీగా వచ్చిన బెక్కర్ దొరగారు దద్దురు వ్యాధి బారినపడి, ఇండియాకు వచ్చిన ఆరునెలలకే తన 25వ ఏట దివంగతుడైనాడు. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు, మరొకవైపు మిషనరీల మరణములు హయ్యరు గారిని కలచివేసినవి. అయినా ప్రభువు మీద భారము వేసి తన ఒంటరి పోరాటాన్ని సాగించినాడు హయ్యరుగారు. చుట్టుప్రక్కల గ్రామాలలో సువార్తను ప్రకటిస్తూ మరియొకవైపు కరపత్రాలు పంచుట ప్రారంభించినాడు. ఒక రోజున గౌరీపట్టణము నడచి వెళ్ళినాడు. అలసియున్న కారణమున, ఒక మర్రిచెట్టు క్రింద నీడలో నేలమీద పరుండియున్నాడు. ఆ గ్రామములోని కొందరు ఆయన యొద్దకు వచ్చి, తమకు బాప్తిస్మమిమ్మని వేడుకొన్నారు. వారికి పది ఆజ్ఞలు, ప్రభువు ప్రార్థన, విశ్వాస ప్రమాణము సవిస్తారముగా బోధించిన పిదప వారికి బాప్తీస్మమిచ్చినాడు.

ఆర్థిక ఇబ్బందులు అధికమౌతున్నవి. అయితే ప్రభువు వారిని చిత్రముగా కాపాడుచున్నాడు. 'నిన్ను విడవను, నిన్ను ఎడబాయను' (యెహోషువ 1:6) అని వాగ్దానము చేసిన మన ప్రభువు నెరవేర్చకుండ ఉంటాడా? ఆంగ్లేయ ప్రభుత్వాధికారులు, మిత్రులు ధారాళముగా తమ చేతులు చాపారు. సుమారు 45 రూ. చందాగా ఇచ్చినారు. అది మనకు నేడు (2008) చాలా చిన్న మొత్తముగా కనిపించవచ్చును గానీ ఆనాటి (1870) పరిస్థితులలో అది చాలా ధారాళము. దానితోనే జేగూరుపాడు, గౌరీ పట్టణములలో బడులు కట్టించినాడు. గుంటూరునకు చెందిన జోసఫ్‌ను పల్నాడుకు చెందిన పాలస్ గార్లను రప్పించినాడు. వారిని ఉపాధ్యాయులుగాను, సువార్తికులుగాను నియమించినాడు. ఆనాడు వారొక్కక్కరికి నెలజీతము 14రూ. అదే మాహా భాగ్యముగా భావించి, వారు ఎంతో శ్రమించి, నమ్మకముగా పనిచేయుటను బట్టి సంఘము దినదినాభివృద్ధి చెందినది. తరువాత వీరే మన సంఘమునకు తొలి తెలుగు పాస్టర్లుగా ప్రసిద్ధి చెందారు.

గ్రానింగ్ దొరగారి వద్ద తర్ఫీదైన ష్మిట్ గారు 1870లో హయ్యరు గారికి సహాయము చేయుటకు వచ్చిరి. వారి రాక హయ్యరు గారికి ఎంతో సంతోషము కలిగించినది. జోసఫ్, పాలస్ గార్లను వెంటబెట్టుకొని ష్మిట్ గారు మన సంఘము వ్యాపించిన ప్రాంతములను దర్శించి వచ్చిరి.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నెవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని. లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**


**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
**VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్ **ఏప్రిల్ నెల ప్రశ్నలు** 73

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

## యెషయా 1 నుండి - 5 వరకు

*1.* **గొఱ్ఱెల జనుల దేవుడు ఎవరు?**

**2. జనాధిపతిగా నియమింప బడుటకు కావలసినదేమి?**

## ఈ నెల పోషకులు :

**ఫిబ్రవరి 23 నుండి మార్చి 14, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ చెట్టిపల్లి ఈనక్ డేవిడ్ | హైదరాబాదు | 2000 |
| శ్రీయవడల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| శ్రీ కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి భారతి రబ్బి | భీమిలి | 1000 |
| కుమారి జయశీలిని | హైదరాబాదు | 1000 |
| డా॥పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| డా॥చిక్కాల నతనియేల్ ఫెడరిక్ | చీరాల | 1000 |
| శ్రీ విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| అపో.బి.వి.ఎబినైజరు | హైదరాబాదు | 500 |
| శ్రీమతి షెరీనా | హైదరాబాదు | 500 |
| డా॥ యం. దివాకర్ | ఎర్రగుంట్ల | 500 |
| శ్రీ కోటపూరి అబ్రహాం | వేటపాళెం | 500 |
| శ్రీయస్.ఎ.టి.ఆర్.ప్రసాద్ | ఒంగోలు | 500 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| రెవ. మద్దులూరి బోయజు | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి జి. యేసుమణి | హైదరాబాదు | 200 |
| శ్రీ యం. యేసుదాసు | హైదరాబాదు | 200 |
| డా॥దేవానందం | పులివెందుల | 200 |
| శ్రీ అబ్రాహాం సామ్యేల్ శర్మ | పొన్నూరు | 200 |

**మార్చి నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. ఖడ్గము ధరించుటకు కారణమేమి? పౌలు ఎఫెసు సంఘముతో చెప్పిన మాట గుర్తుందా?**

**జవాబు** : రాత్రి భయముచేత (ప.గీ.3:8) – అంధకార భయము అనగా అంధకార సంబంధులతో పోరాటము చేయుటకు (ఎఫెసి. 6:12) పరాక్రములు సిద్ధపడాలి. 2 కొరింథి 10:4 చూడుడి.

**2. తినుటకోసము సుందరమైనది స్త్రీయా? పట్టణమా? కుమారులు లేని మనష్షే గోత్రికుని సంతానమును జ్ఞప్తికి తెచ్చెనా?**

**జవాబు:** తిర్సా (ప.గీ. 6:4) – మనష్షే గోత్రికుడైన సెలోపెహాదు చివరి కుమార్తె. సంఖ్యా 26:33 మరియు ఒక పట్టణము. 2 రాజులు 14:17 సొలోమోను రాజుగా ఉన్నప్పుడు సుందరమనే ఈ పట్టణమును వీడిపోయిన ఎరోబాము, ఇశ్రాయేలు రాజ్యనికి రాజధాని చేసుకొని ఉంటాడు.

**జవాబులు ప్రతి నెల 15 తేది లోపల మాకు చేరవలయును.**

**జవాబులు ప్రయత్నించిన వారు :**

**శ్రీమతి బి. ఆనిమేరి ( హైదరాబాదు)**
**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు (నరసరావు పేట)**
**శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసరావు పేట)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీ పల్వాయ్ ధర్మేష్ (కె.సముద్రం)**
**కుమారి ప్రవీణ (చెన్నై)**

| | | |
|---|---|---|
| శ్రీమతి కళావతి జాకబ్ | ఒంగోలు | 200 |
| శ్రీ బి.ఆర్.శేఖర్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి మందారం ఐజక్ కెల్లి | ఒంగోలు | 200 |
| శ్రీ కావూరి ప్రసాదరావు | ఒంగోలు | 200 |
| డా॥ రాజగోపాల్ | ఒంగోలు | 200 |
| శ్రీ జనరాజుపల్లి జయంత్ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీ మూకిరి కిరణ్ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీ పి. పుల్లయ్య | ఒంగోలు | 200 |
| శ్రీ రామ మోహనరావు | ఒంగోలు | 200 |
| శ్రీమతి భాగ్యం జాన్ | ఒంగోలు | 200 |
| శ్రీ పి. రామారావు | ఒంగోలు | 200 |
| శ్రీమతి ఇందిరా డేవిడ్ | ఒంగోలు | 200 |

# విశ్వాసంలో మరో మెట్టు



ఇల్లు వదిలి రోడ్డు మీద తిరిగి రాత్రులు స్టేషన్ లోను, బస్టాండులలోను ఎక్కడ పడితే అక్కడ నిద్రపోయే చిన్నబిడ్డలకు వారు ఎక్కడ రాత్రులు గడుపుతారో వాట కొరకు మొబైల్ హౌస్‌లు తయారుచేసి జంట నగరాలలో పెట్టాలనే ఆలోచనతో దానిని ప్రారంభించాలని, నాటి వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారితో ఓపెన్ చేయించాలని, రాజశేఖర్ రెడ్డి గారి తండ్రి రాజారెడ్డి వర్ధంతినాడు పులివెందు లలో కలుసుకోవాలని, సామ్యేలును పులివెందుల రమ్మని, కిరీటి పులివెందుల వచ్చాడు.

అంతకుముందు రాత్రి రవాణాశాఖ రీజనల్ మేనేజరుగారు శ్రీ నిమ్మగడ్డ సాలమన్ రాజు గారి ఇంట్లో బసచేసిన సామ్యేలు ఒంగోలుకు ఫోను చేసి హన్నాకృప ఎడిటర్ నతనయేలును కడపలోని హన్నాకృప పాఠకుల అడ్రసులు చెప్పమన్నాడు. అందుకు నతనయేలు – పాఠకు లందరి అడ్రుసులు ఫాక్సులో పంపిస్తూ ముఖ్యముగా వై.యస్.పురుషోత్తమ రెడ్డిగారి పెద్ద కోడలు డా॥సత్యానందం గారి భార్య అయిన డా॥సరోజిని గారిని తప్పకుండా చూడ మన్నారు.

సరోజిని గారికి ఫోనుచేసి వారి హాస్పిటల్ దీప నర్సింగ్ హోమ్‌లో కలుసుకున్నాడు సామ్యేలు. వారి సాక్ష్యము అడిగారు. ఆమె బహు దీనురాలు. దేవునితో హత్తుకొని నడుస్తుంది. ఆమె తన అత్త మామలను గురించి మాట్లాడు తూనే ఉంది. "మీ సంగతి చెప్పండి" అని సామ్యేలు అడిగితే – "మాకు సొంత సాక్ష్యము ఏమీ లేదండి. మేము ఇప్పుడు ఏమైయున్నామో అదంతా మా అత్తమామల చలువ!

క్రైస్తవ వివాహమునకు ఇష్టపడిన వారయితే పెండ్లి చేసుకుంటామని పురుషోత్తమ రెడ్డిగారు అడిగారు. అప్పుడు నాకు 'యేసు' అనే పేరు కూడా తెలియదు. వివాహమయిన తర్వాత నా తోడికోడలు రాజేశ్వరి అంతకుముందే యేసు ప్రభువును ఎరిగి యుండినందున చర్చికి వెళుతుండేది. కనుక నేను చర్చికి వెళుతుండేదానను. ప్రతిరోజు కుటుంబ ప్రార్థన పెట్టేవారు. మా మామగారిని అందరు దేవుడు అంటారు. వారి ద్వారానే – వారి జీవితాలను చూసి నేను యేసు ప్రభువును తెలుసుకున్నాను" అన్నారు. మరి ముఖ్యముగా పురుషోత్తమ రెడ్డిగారి గురించి ఎక్కువ చెబు తుండేవారు. అందువలన సామ్యేలు పులివెందుల వెళ్ళి పురుషోత్తమరెడ్డిగారి సాక్ష్యము వ్రాసుకోవాలని అనుకొని వారికి ఫోను చేసి "మీ సాక్ష్యము హన్నాకృప క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రికకు ఇస్తారా?" అని అడిగితే వారు ఆనందంగా ఆహ్వానించారు.

సామ్యేలు పులివెందుల వెళ్ళి పురుషోత్తమ రెడ్డి గారింట్లో రెండు రోజులు ఉన్నారు. ఆయన కారు తెప్పించి పులివెందుల చుట్టు ప్రక్కల వారి కార్యక్రమాలు అన్నీ చూపించారు. వారి సాక్ష్యమును సమగ్రముగా వ్రాసు కున్నాడు.

పురుషోత్తమరెడ్డి గారికి ఫ్లావియా భార్యగా ఆయన జీవితంలో ప్రవేశించి నలుగురు మగపిల్లలను ఆయనకు ఇచ్చారు. 1952 – 54 వరకు ఒంగోలు మిషన్ హాస్పిటల్‌లో డాక్టర్లుగా సేవలందించారు.

సామ్యేలు మొదటిసారి వారింటికి 2005లో వెళ్ళి పత్రికచందా తీసుకొని వచ్చాడు. మంచి ఎండ సమయంలో వెళ్తే ఆయన చల్లని కూల్‌డ్రింక్ ఇచ్చారు. ఆ ఇంట్లో కుర్చీలు ఉన్నాయి, మంచాలు ఉన్నాయి. అన్నీ పాతకాలం నాటివి. అందువలన సామ్యేలు పురుషోత్తమ రెడ్డిగారిని హాస్పిటల్‌లో పనిచేసే వ్యక్తి అనుకొన్నాడు కానీ హాస్పటల్ అధికారి అనుకోలేదు.

ఇప్పుడు రెండు రోజులు ఆయనతో ఆయన ఇంట్లో ఉన్నప్పుడు సామ్యేలు ఏదో ఓ పరదేశములో ఈ లోకపు మనిషితో కూడా – మానవులలో మరో క్రొత్త జాతికి సంబంధించిన వ్యక్తివలె కనిపించాడు. ఆయన ఒకప్పుడు యం.ఎల్.ఎ.గా కూడా పనిచేశారు.

ఆయన నిర్వహించిన, నిర్వహిస్తున్న బాధ్యతలు ఒక్క మనిషి స్తోమతకు అతీతమైనవి. దేవుని సహాయము లేకుండా ఏ మానవుడు ఆయన చేస్తున్న పనిచెయ్యడు.

ఆగష్టులో జరిగే హన్నాకృప 8వ వార్షికోత్సవము నకు హాజరు కావలెనని కోరాడు సామ్యేలు. అయితే దేవుడు ఆయనకు వినికిడిని తగ్గించారు. అందువలన ఆయన ప్రక్కింటిలో నివశిస్తున్న సామ్యేలు జాన్‌గారు అన్ని విషయా లలో ఆయనకు సపోర్ట్ చేస్తుంటారు. మొదట్లో సామ్యేలు జాన్‌గారి ప్రమేయం సామ్యేలుకి ఇబ్బందిగా ఉండేది. కానీ కాలక్రమంలో సామ్యేల్ జాన్ గారి ప్రమేయము లేకుండా ఏ పనీ పులివెందులలో జరగటంలేదని గ్రహించాడు.

✢ ✢ ✢

1968లో కనిగిరి దగ్గర దొడ్డిబంతల గ్రామము నుండి డెంటల్ డాక్టరుగా ఒంగోలు కొచ్చిన్ కేఫ్ దగ్గర ప్రాక్టీస్ పెట్టిన 24 సంవత్సరాల యువకుడు నారాయణరెడ్డి. ప్రాక్టీస్ పెట్టిన క్రొత్తలో ఓ పన్ను బయటకు తీయాలని రక్త పరీక్ష చేసేటప్పుడు 'కౌంటు' వ్రాసికోవాలన్నా చాలా కష్టపడిపోయేవాడు. సంవత్సరం గడిచే కొలది కండ్లు మూసుకొని పన్ను పీకి అవతల పడేసేవాడు. అయితే 85 డిసెంబరులో నారాయణ రెడ్డి అకాలమరణం సామ్యేలును చాలా కృంగ దీసింది. నారాయణ రెడ్డి స్వంత అనుభవము సంపాదించినదంతా ఏదీ కూడా ఆయన ప్రాణాన్ని కాపాడ లేకపోయాయి.

హైదరాబాద్ విజయనగర్ కాలనీలో మూర్తాడి క్రిష్టాఫర్ గారితో కలిసి హన్నాకృప చందాదారులలో ఒకరింటికి వెళ్ళారు సామ్యేలు. చందాదారులలో ఓ స్త్రీ ఇంటికి క్రిష్టాఫర్ గారు బయట నిలుచుంటే సామ్యేలు లోనికి వెళ్ళాడు. డోర్‌బెల్ వత్తాడు. "కమిన్" అని చాలా వృద్ధ స్వరం పిలిచింది. లోనికివెళ్ళాడు. దాదాపు 80 సంవత్సరాలు వయసున్న వృద్ధుడు నిలబడి ఉన్నాడు. సామ్యేలు లోనికి వెళ్ళి 'విష్' చేసి కుడిచెయ్యి చాచాడు షేక్ హ్యాండ్ ఇవ్వటానికి. కానీ ఆ వృద్ధుడు నిరాకరించాడు. పైగా కోపపడ్డాడు. "నీ తాహతుకి నాతో చెయ్యి కలుపుతావా? నీ అంతస్తు, హోదా ఏమిటి?" అన్నాడు.

"నా కేమి అంతస్తు, హోదా లేదండి. నేను ఓ క్రైస్తవ మాసపత్రిక చీఫ్‌ని. ఈ ఇంట్లో ఉన్న 'మేడమ్' మా పత్రిక తెప్పించుకుంటారు" అన్నాడు సామ్యేలు.

"ఓ! మీరా! ఆమె నా భార్య. పైన ప్రార్థనా గదిలో ప్రార్థించుకొంటుంది" అని ఓ గజం నడచి బెల్ వత్తటానికి పది నిమిషాలు తీసుకున్నాడు. ఆయన జీవితం అయిపో యింది. అయినా అతను చాలా గొప్పవాడని అనుకొంటు న్నాడు. "మీరేమి చేసేవారు?" అన అడిగాడు సామ్యేలు. "బయట బోర్డు ఉంది, వెళ్ళేటప్పుడు చూడండి" అన్నారు. సామ్యేలు వెనుకకు తిరిగి బయటకొచ్చాడు. అక్కడ ఆయన ఆ పేరు క్రింద రెండు వరుసలలో ఆయన డిగ్రీలు ఉన్నాయి. ఏమి చేసుకోవాలి? ఆ డిగ్రీలు అతనికి నడవడానికి కూడా సహాయం చెయ్యవు.

✢ ✢ ✢

1992 జనవరి నెలలో నర్సారావుపేట మీటింగు లో రెవ. డా॥సామ్యేలు అని ఆర్. ఆర్. కె. మూర్తి గారు హుందాగా పలికిన మాట విని సామ్యేలు స్నేహితుడు – "అదిగో! నీ హోదా" అన్నాడు. "నేను డాక్టర్‌ని కాను, నా మరణం వరకు ఈ రెండు అక్షరాలు తగిలించుకోను" అని చెప్పాడు సామ్యేలు.

1958లో ప్రీ యూనివర్సిటి గుంటూరు ఎ.సి. కాలేజిలో చదివేటప్పుడు జంగాల పీటర్ స్నేహితుడుగా ఉన్నారు. మహా తెలివితేటలు గల మంచివాడు. అయిదు సంవత్సరాలు డాక్టరు కోర్సు చదివి ఇక చదవలేను అని బావిలోపడి చనిపోయాడు. ఆ డాక్టరుగిరి అతనికి ఏమీ సహాయం చెయ్యలేదు.

ఆగష్టు 25న 2006వ సంవత్సరం ఓ వంద ఖరీదయిన ఆహ్వానపత్రికలతో ప్రింటింగ్ ప్రెస్ నుంచి వచ్చాడు తమ్ముడు విజయచంద్ర.

సెప్టెంబరు 4 వ తారీఖున బెంగుళూరు పట్టణం లో ఇంటర్నేషనల్ గుడ్ షపోర్డ్ తియలాజికల్ సెమినరీలో సామ్యేలును గౌరవ డాక్టరేటుతో సన్మానిస్తున్నట్టుగా వ్రాయబడి ఉంది. ఈ రెండు సంవత్సరాలలో అంటే రెండు సంవత్సరాల క్రితం మొదటి సన్మానం తర్వాత ఈ రెండు సంవత్సరాలలో వివిధ పట్టణాలలో, పల్లెలలో సన్మానములు జరిగి అలవాటు పడిన సామ్యేలు దానికి అంత ప్రాముఖ్యత ఇవ్వలేదు.

**(సశేషం)**

# సౌందర్య ఆరాధనలో సిలువపాట

రెవ. కంచర్ల ప్రభుదాస్, నెల్లూరు.

"అంతట వారు కీర్తన పాడి ఒలీవ కొండకు వెళ్ళిరి" మత్తయి 26:30. ఆ రాత్రి సిలువకు ముందు రాత్రి. ఆ రాత్రి యేసు ప్రభువు, ఆయన శిష్యులు పస్కాను భుజించారు. యేసు ప్రభువు తేజో మహిమతో తొణికిస లాడుచున్నాడు. సర్వలోకరక్షణార్థం సిలువ యాగంలో కోల్పో వనైయున్న రూపం సొగసుతో, మరింత దివ్యంగా ఆయన ముఖం ప్రజ్వరిల్లుతుంది. సౌందర్యమూర్తి ముఖారవిందాన్ని తేరి చూచారు శిష్యులు. ఆనందంతో తమ హృదయాలు ఉప్పొంగాయి. ఆనాటి సౌందర్య ఆరాధనలో యేసు స్వామి ఔన్నత్యాన్ని శ్లాఘించారు. సిలువపాటను ఆలపించారు. ఆ ఆలాపనలో యేసు పై వారికున్న భక్తి భావాన్ని, విశ్వాస ప్రేమలను ముదమార ప్రదర్శించారు. యేసు జీవితమే దైవం సంకల్పించిన సిలువ పాట. మానవుడు పతనమైనపుడు దేవుని హృదయంలో మెరుపులా పుట్టిన తలంపు కాదు – సిలువ.

క్రీస్తు జీవితమే కల్వరి సువాదము. యేసు జీవితమే సిలువపాట. ఆ పాటకు రచయిత దేవ దేవుని ప్రేమ ఆ పాటలోని సాహిత్యం. ఆ పాటకు రాగం దేవుని కృపారాగం. ఆ పాటకు స్వరకర్త యేసు క్రీస్తు. సంగీత భాషలో కీర్తన అనగా సహనం, రచయిత, భావం, రాగం, స్వరకర్త సమన్వయం కావాలి. అప్పుడు అది పాటగా రూపురేఖలు దిద్దుకుంటుంది. సిలువ పాటలో దేవుని సంకల్పం, దేవుని ప్రేమ, దేవుని కృప, యేసు ప్రభుని త్యాగమూర్తత్వం, సమన్వయం కాబడ్డాయి. ఆ రాత్రి సిలువ నీడలు మేడగది వరకు అలుముకున్నాయి. ఆ నీడలో యేసుస్వామి అడుగులో అడుగు వేసుకుంటూ వెంట నడిచారు శిష్యులు. ఆ గమనం లో యేసు స్వామికున్న సహవాసాన్ని ప్రత్యక్ష పరచుకున్నారు. అప్పుడు యేసు స్వామి వారిని చూచి ఈ రాత్రి మీరందరు నా విషయమై అభ్యంతర పడెదరు.ఏలయనగా 'మందలోని గొర్రెలు చెదరిపోవును' అని వ్రాయబడి యున్నదిగదా! అందుకు శిష్యులు ఒకరి తరువాత ఒకరు "ప్రభువా! ఎవరు అభ్యంతర పడినను నీ విషయములో నేనెంత మాత్రమును అభ్యంతరపడనని, చెరలోనికైనను మరణమునకైనను, సిద్ధముగా ఉండుదుమని" వాగ్ధానము చేశారు. (మత్తయి 26:31) యేసు – శిష్యుల కొరకు మేడ గదిలో దివ్యమైన, ఆధ్యాత్మిక అనుభూతిలోనికి నడిపి, వీడ్కోలు అందించాడు. అలనాటి పస్కాను నూతననిబంధన గా మార్చి, తన రక్త ప్రోక్షణను గురించి వివరించి, పంచి, ఆత్మీయ బాటలో నడిపించి, గెత్సెమనే తోటలో 'మీరు శోధనలో ప్రవేశించ కుండ, మెళకువగా ఉండి ప్రార్థించండి" అని హెచ్చరించి ప్రార్ధనానుభవాన్ని, ప్రభావాన్ని శిష్యులకు ఎరుక పరచి బలపరచారు – అన్ని ఘడియలలో!

ఇంతలో సౌందర్య ఆరాధనకు సిలవ నీడలు దట్టంగా అలుముకున్నాయి. శిష్యుల గొంతుక మూగ బోయింది. సిలువపాట ఆగిపోయింది. చేసిన వాగ్ధానాలు ఏమయ్యాయి? విన్న సందేశాలు ఎటుపోయాయి? యేసుతో పాడిన సిలువపాట ఎటుపోయింది? అందరు యేసును విడిచి పారిపోయారు. మార్కు 14:50. సౌందర్య ఆరాధనలో వారందరు యేసుతో కలసి ఆలపించిన సిలువపాట మరచి పోయారు. కాబట్టి మనము జీవితములో విన్న దివ్య ప్రసంగాలు మరచిపోక జీవిత అనుభవములోనికి తెచ్చుకుందాం. యేసు చేసిన వాగ్ధానాలు మరచిపోక జీవితం లో సార్థకం చేసుకుందాము. యేసుతో పొందిన దైవ సహవాసాన్ని పోగొట్టుకోక స్థిరపరచుకుందాము. మాటలలో గాక పవిత్ర హృదయాలతో యేసుకు సౌందర్య ఆరాధన చేద్దాము. ఆ ఆరాధనలో సిలువ పాట ఆలపిద్దాం. యేసు జీవితాన్ని లోకంలో పాడుకుంటూ ఆధ్యాత్మిక శిఖరాలు చేరుకుందాం.

ప్రభువైన యేసు కృప మనకు తోడై యుండును గాక. ఆమేన్!

**(సమాప్తం)**

# యెషయా ప్రవక్త

ప్రవక్త అనగానే దేవుని దగ్గర నుండి మనకు వార్తలు తెచ్చేవాడు అని మనం సాధారణముగా భావిస్తాము. పూర్వకాలము దీర్ఘదర్శి అని కూడా పిలిచేవారు. మనం ఏదైనా పోగొట్టుకొనినప్పటికిని దేవుని సహాయముతో మనకు ఆచూకి తెల్పేవాడని అర్ధం.

కానీ నిజానికి దేవుడు చెప్పిన మాటలు ప్రజలకు చెప్పటమే కాక ప్రజల కొరకు దేవునిని ప్రార్ధించేవాడు. జనులందరు ఒక్కటైనా అతను దేవుని వైపున ఉండేవాడు.

వీరు కాపురాలు చేస్తూ, బిడ్డాపాపలతో పాటు జీవనము సాగించేవారే! ఎక్కువసార్లు ప్రజలు వీరిని అపార్ధము చేసుకొనేవారు. ప్రవక్త అని పేరు పెట్టుకొని ప్రజలతో సంచరించే దుర్మార్గులు కూడా ఉండేవారు. వీరు దేవుని మాటలు కాక తమ భుక్తి గడుపుకోవటానికి ప్రజలు ఇష్టపడే మాటలు చెబుతూ, తమ కుటుంబాలు నడుపు కొంటూ ఆస్తులు సంపాదించుకొనేవారు.

దేవుడు ప్రవక్తలకు ఇచ్చిన ఆజ్ఞలు బహు విడ్డూరముగా ఉండేవి. వాటిని ఆచరిస్తున్న ప్రవక్తలను ప్రజలు అపార్ధం చేసుకొనేవారు. ప్రవక్తయైన యెహెజ్కేలుతో నాల్గవ అధ్యాయములో అంతా భయంకరమైన ఆహారము దేవుడు ప్రవక్తకు నిర్ణయిస్తాడు. ఇలా నన్ను దేవుడు చెయ్య మన్నాడు అంటే ఈ లోకంలో ఏ మానవుడు నమ్మాడు?

హోషెయ మూడవ అధ్యాయములో ప్రవక్తను వేశ్యతో కాపురము చేసి పిల్లలను కనమన్నాడు. అలా అతను చేస్తుంటే ఎవరయినా ఈ పని దేవుడు చెయ్యమన్నాడంటే నమ్ముతారా?

ప్రవక్తలు మనుష్యునికి, దేవునికి మధ్యలో నలిగి పోయేవారు. ఎన్నో బాధలు, అవమానాలు, ఇబ్బందులు – ప్రాణభయము. యిర్మయాను నీళ్ళు లేని బురద ఉన్న బావిలోకి దించి చావమన్నారు. అలా దించినప్పుడు దేవుడు చూస్తూ ఉన్నాడేమని యిర్మీయా ఎదురు మాట్లాడలేదు.

యెషయా ప్రవక్త క్రీస్తు పూర్వం ఎనిమిదవ శతాబ్ది ఆఖరులో జీవించాడు. ఆయన ప్రవచనాలను ఆయన శిష్యులు వ్రాసి ఉంచారు. వీటిని రచయిత, కవి అయిన హిజ్కియా రాజు భద్రపరచాడు. పెద్ద ప్రవక్త లందరిలోను యెషయా ప్రథముడుగా లెక్కించబడ్డాడు.

యెషయా రాజనీతిజ్ఞుడు, ప్రవక్తగా యూదారాజుల కాలం జీవించినంత కాలము ప్రజల హక్కుల కొరకు పోరాడాడు. యూదా రాజులతో స్నేహముగా ఉండడాన్ని బట్టి అతను రాజవంశీయుడని చెప్పవచ్చును. రాజైన యోతాము, అహాజు, ఉజ్జియా, హిజ్కియా రాజుల కాలములో జీవించాడు. ఆ రాజులు ఈ ప్రవక్త సలహాలను అడుగుచుండేవారు. ఆ రోజులలో అష్షూరు మిగిలిన రాజ్యా లన్నిటి కంటే బలోపేతమైనందున యూదారాజులు ఎప్పుడు భయపడుతూ యెషయాను సలహా లడుగుచుండేవారు.

తమంతట తాముగా రాజులకు ఎదురు చెప్పలేని పేద ప్రజల పక్షముగా యెషయా మాట్లాడుతుండేవాడు. న్యాయము కొరకు పోరాడేవాడు. దేవుడు బీదల విషయము రాజుకు ఏమి ఆజ్ఞాపించునో దానిని ధైర్యముగా రాజులతో చెప్పేవాడు. ఇతను చాలా ధనవంతుడై యుండి కూడా బీదలను హింసించే రాజులను ఎదిరించేవాడు.

యూదా సామ్రాజ్యము తన చుట్టు ఉన్న ఇతర రాజులతో సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండకూడదని అసలు ఏ మనిషికి ఎవరూ భయపడకూడదని – తమ నాసికారంధ్రములలో ప్రాణము కలిగియున్న మనుష్యునికి భయపడవద్దు అని చెప్పేవాడు. ఉత్తరాధి రాజ్యమైన సిరియా రాజైన అహాజు కాలములో యూదామీద దండెత్తినప్పుడు యెషయా అహాజుతో – వారికి భయపడవద్దు, దేవుని మీద నమ్మకముంచుకో అని చెప్పాడు. యూదావారి అవిధేయతను బట్టి మాత్రమే దేవుడు సిరియనులను రాచేశాడని చెప్పాడు. అదేవిధంగా హిజ్కియా రాజుకు కూడా సంభవించినది. హిజ్కియా రాజవ్వగానే ఐగుప్తువైపు సహాయంకొరకు చూచాడు. ఈ ప్రపంచమంతా దేవుని చేతిలో ఉన్నది.

అష్షూరు ఏమి చెయ్యలేదని చెప్పారు. తను ఇచ్చే సలహా దేవుని దగ్గర నుండి పంపబడినది అని చెప్పాడు. అయినా వారు మాట వినలేదు.

యెషయాకి 20 సంవత్సరముల వయస్సు వచ్చే వరకు అతను యెరూషలేములోని ధనవంతుడైన యవ్వ నస్తులలో ఒకడిగా జీవించేవాడు.

అతను యూదా మతాన్ని గురించి బాగా అధ్యయనము చేసాడు. ఒకరోజు ఆలయములో ధ్యానము చేస్తుండగా అతనికి దర్శనము కలిగింది. దేవుడు సింహాస నాసీనుడై కూర్చుండటము చూచాడు. ఆ సంహాసనము చుట్టూ ఆరు రెక్కలు కలిగిన దూతలు (సెరూపులు) ఉన్నారు. సైన్యములకధిపతియైన యెహోవా పరిశుద్ధుడు పరిశుద్ధుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని ఒకరితో ఒకరు గానప్రతిగానములు చేస్తున్నారు.

ఈ దర్శనము నుండి తెప్పరిల్లకముందే - దేవాలయపు గోడలు ఊగుతున్నాయి. ధూపము ఆవరించింది. యెషయా భయపడిపోయాడు. తను దుష్ట జనాంగము మధ్య నివశించు చున్నందున అతను శిక్షించబడ బోతున్నాడు అనుకొన్నాడు. అంతలో అక్కడున్న సెరూపులలో ఒకడు పైకి ఎగిరి బలిపీఠము వద్ద బలిపశువులను కాల్చిన చోటులో ఉన్న నిప్పులను పట్టకారుతో పట్టుకొని యెషయా వద్దకు వచ్చి ఆ నిప్పును యెషయా పెదాలకు ముట్టించి - ఇది నీ పెదాలకు తగిలింది కనుక నీ పాపములకు ప్రాయశ్చి త్తమైనది అన్నారు. నీ పాపములు క్షమించబడి యున్నవి. నీవు ఇప్పుడు పరిశుద్ధుడవు, పరుశుద్ధుడవు అని చెప్పాడు.

ఆ సెరూపు మాట్లాడటం పూర్తవగానే నేను ఎవర్ని పంపించాలి? మా కోసం ఎవరు వెళ్తారు? అంటున్న ప్రభువు స్వరం వినిపించింది.

'నేహను' ఇదిగో నేను ఉన్నాను. నన్ను పంపించు అన్నాడు. యెషయా అప్పటి నుండి దైవ వాక్కును యూదా ప్రజలయొద్దకు తీసుకొని వెళ్తున్నాడు, వ్రాస్తున్నాడు. వ్రాత పూర్వకమయిన ప్రవచనాలు వ్రాసిన మొదటి ప్రవక్త యెషయా. యెషయా బాగా చదువుకొనిన వాడైనందున చక్కని భాషలో వ్రాశాడు. అందువలన ప్రవక్తలందరిలో అగ్రగణ్యుడయినాడు. తన ప్రవచనాలను వ్రాసి ఆయన తన శిష్యుల చేతికిచ్చాడు.

కొంత కాలమైన తర్వాత గుంపులు గుంపులుగా ఉన్న ఈ యూదావారికి ప్రవచనాలను చెప్పటం అవసరము అనుకున్నాడు. చిన్న గుంపులైనా, దేవుని యందు విశ్వసించే వారికే ప్రవచనములు చెప్పాలనుకొన్నాడు. తన జనము దండయాత్రలకు గురియై విదేశాలకు కొనిపోబడుతారని తనకు తెలిసినా విడువబడిన జనము కొరకై ప్రవచనాలు చెప్పాడు. వారే దేవుని వెంబడిస్తారని నమ్మాడు.

తనకు మొదటి కుమారుడు జన్మించినప్పుడు షెయార్యా షరాబు - అందరు చెరపట్టబడినను శేషించిన వారు తిరిగివస్తారని ఆ పేరు భావన. అది యెషయా యొక్క నిరీక్షణ.

రెండవ కుమారుడు జన్మించినపుడు అతనికి ఒక ప్రత్యేకమైన పేరు - మెహర్ షలాల్ హాష్ బాజ్. అంటే త్వరగా పాడగును, త్వరగా చేజిక్కును. అంటే అష్షూరునకు యూదా లొంగిపోతాడని అర్థము.

అతను నిరీక్షణ, విశ్వాసముగల ప్రవక్త. యూదా చెరపట్టబడినను త్వరలో దేవుని రాజ్యము స్థాపించబడు తుందని, మెస్సయ్య వస్తాడని ప్రవచించాడు. వారి కత్తులను నాగటి చారులుగాను, వ్యవసాయ పనిముట్లుగాను మార్చు కొంటారని చెప్పారు.

యెషయా రాజవంశానికి చెందినవాడు. దావీదు గోత్రికుడు. తాను ఆమోజు కుమారుడనని చెప్పుకున్నాడు.

ఆమోజు - హోషెయకుమారుడు యూదారాజైన అమాజ్యా తమ్ముని కుమారుడు. హోషెయ, అమాజ్యా అన్నదమ్ములు. అందువలన ఇతని రాజప్రవక్త అన్నారు. యూదారాజైన హిజ్కియా కుమారుడు 12 సంవత్సరముల మనష్షేను పెంచి పెద్దచేసి తన కుమార్తెను ఇచ్చి పెండ్లి చేస్తే ఆ మనష్షే బహు దుర్మార్గుడై యెషయాను చెక్క రంపము తో కోయించి చంపించాడు.

మనష్షే యెరూషలేమును నిరపరాధుల రక్తంతో తడిపినందున యెహోవా దేవునికి క్షమించుటకు మనసు లేకపోయెను.

**(సమాప్తం)**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు



**తండ్రిని గూర్చి... ప్రకాశరెడ్డిగారు**

మా అబ్బగారైన (తాతగారైన) వెంకటరెడ్డి గారి మొదటి భార్య లక్ష్మమ్మ గారి, ఏకైక సంతానంగా మా నాన్న చిన్నకొండారెడ్డి గారు జన్మించారు. అనారోగ్య కారణంగా లక్ష్మమ్మగారు చనిపోయారు. ఆ తరువాత రెండవ భార్య మంగమ్మ గారికి సుగుణమ్మ, రత్నమ్మ, ప్రభుదాసురెడ్డి, రాజమ్మ, రాజారెడ్డి, మేరమ్మ, పురుషోత్తమ రెడ్డి, కమలమ్మ గారు జన్మించారు. క్రమేణా వెంకటరెడ్డి గారి ఆరోగ్యం క్షీణించడం వలన కుటుంబ బాధ్యతలు మా నాన్నగారైన చిన్న కొండారెడ్డి గారు స్వీకరించాల్సి వచ్చింది.

మా అమ్మ రాజమ్మగారు మంగమ్మ గారి పెదనాన్న కొడుకైన పెద్దసుబ్బిగారి కుమార్తె. మా అమ్మ తన స్వగ్రామ మైన రాజుపాళెం నుండి చదువు నిమిత్తం బలపనూరు గ్రామానికి వచ్చింది. అత్యంత ఉన్నత విద్యార్హతలు గల కుటుంబీకులుగా, జిల్లాలో తొలిగ్రాడ్యుయేట్లుగా పేరు పొందిన ఇంటిలో చదువురాని వారు ఎవరైనా ఉన్నారంటే అది మా అమ్మ రాజమ్మగారే! ఆమె మంచితనము వల్ల వెంకటరెడ్డిగారి రెండవ కోడలుగా చిన్న కొండారెడ్డి గారికి సతీమణి కాగలిగింది. అందరి మన్ననలు పొందగలిగింది.

13మంది సంతానానికి జన్మనిచ్చినా, ఆడబిడ్డ లను, మరుదులను తన సొంత బిడ్డలుగా ఆదరించి వారి చదువులకు, ఎదుగుదల కోసం, నిస్వార్థంగా భర్తతో సహకరించి జీవితం కొనసాగించిన ఆదర్శ మూర్తురాలు. నాన్నగారు కాంట్రాక్టు పనుల మీద ఎప్పుడూ క్యాంపుల్లో ఉండేవారు. కానీ ఆ లోటు మాకు ఎన్నడూ తెలియలేదు. "చదువు – సంస్కారం" అని అంటారు కాని, సంస్కార వంతుల్ని చేయడానికి చదువుతో పనిలేకుండా మమ్మ ల్నందర్నీ ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్ద గలిగిందంటే అది మా అమ్మ కృషే! ఉన్నత విద్యను అభ్యసించిన విద్యావేత్తల కంటే మా అమ్మ గొప్ప శక్తి. అంతటి ఉన్నతమైన స్వభావం, ఆధ్యాత్మిక లక్షణాలు కలిగిన స్త్రీ మూర్తి కాబట్టి వెంకట రెడ్డిగారి రెండవ కోడలిగా న్యాయం చేకూర్చ గలిగింది.

ఉదయమే 4 గంటలకు నిద్రలేవటం, ప్రార్థన చేసుకోవడం, పాడి పశువులను చూసుకోవడం, ఇంటిల్లి పాదికి భోజన సదుపాయాలు చూడటం, ఇంటి పనులన్నీ చక్కబెట్టుకోవటం, సాయంత్రం అయ్యేసరికల్లా కూలీలకు ధాన్యాన్ని కొలిచి ఇవ్వడం, రోజంతా పనిలో నిమగ్న మవ్వటం, రాత్రి కుటుంబ ప్రార్థనలో పాల్గొని, 9:30 గంటలకు నిద్రకు ఉపక్రమించటం ఆమె దినచర్య. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం, మన పని మనం చేసుకోవటం లాంటి ఎన్నో పాఠాలను మా అమ్మే మాకు బోధించేది. అమ్మే మా అందరికీ తొలి గురువు.

**ఆమె మా అమ్మ – ఆదర్శమూర్తి!**

అహర్నిశం మా కోసం అలుపెరుగక శ్రమించావు
ఆసరా లేకున్నా అన్ని నెరవేర్చావు
అక్షర జ్ఞానం లేకున్నా – ఇంగిత జ్ఞానం నేర్పించావు
క్రమం తప్పని రీతిలో క్రమశిక్షణ నేర్పించావు
కష్టించే జీవితంలో కన్నీళ్ళుండవన్నావు
పదమూడు మంది సంతానంలో
పదవ దశాబ్దంలో కూడా మా కోసం శ్రమిస్తున్నావు
తల్లులకు తల్లిగా నేటికి మా కళ్ళు తెరపజేస్తున్నావు

అనురాగం ఆమె స్వంతం
ఆదరణ ఆమె హక్కు
అంతా నా వారే నని ఆరాటపడ్డావు
అతిథుల్ని అక్కున చేర్చుకున్నావు
అందరి మన్ననలు పొందుకున్నావు
అందుకున్నావు దైవాశీర్వాదాల్ని
అధికురాలిగా ఆరాధించబడుచున్నావు

ఇట్లు
వై.యస్. ప్రకాశ్ రెడ్డి

అలుపెరుగని ఆమె జీవిత పయనంలో ఏ లోటు తెలియని మా అమ్మకు తాను చదువుకోలేక పోయాననే బాధ వెంటాడుతూ ఉండేది. నేను ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజుల్లో వార్తా పత్రికలోని పెద్ద పెద్ద అక్షరాలను కూడ పలుక్కొని చదవటానికి ప్రయత్నిస్తూ ఉండేది. ఆమె

అభిరుచిని గమనించిన నేను సి.ఎస్.ఐ. చర్చిలో పనిచేస్తున్న బైబిల్ అమ్మగారిని అడిగి పెద్ద అక్షరాల బైబిలు, "క్రీస్తు కథలు" అనే పుస్తకాలను తీసుకున్నాను. అవి సైకిల్ వెనుక క్యారియర్‌లో పెట్టుకుని మిస్సమ్మ బంగ్లా నుండి తీసుకొని వస్తుండగా, అవి దారిలో ఎక్కడో పడిపోయాయి. ఆ తరువాత ఎంత వెదకినా దొరకలేదు. ఈ విషయం తెలుసు కున్న మా అమ్మ విచారంగా "నేను చదవడం ఆ భగవంతుని కి కూడా ఇష్టం లేదేమో" అని నిరుత్సాహంగా పలికిన మాటలు నా మనసును చాలా గాయపరిచాయి.

పిల్లలంతా పెద్దవారై చదువులకోసం ఆయా ప్రాంతాలకు వెళ్ళిపోవడం, కుటుంబ భారం పెరగడం వలన ఆ కొంచెం చదువు కూడా అమ్మకు పూర్తిగా దూరమైంది. విద్యలేకున్నా సనాతన హిందూ సాంప్రదాయం నుండి వచ్చినా, అన్ని సమయాలలో నాన్నకు చేదోడు వాదోడుగా ఉంటూ, నిత్యం కుటుంబ ప్రార్ధనలో తన విశ్వాసాన్ని నిరూపించుకోగిలిగింది. "స్త్రీ" అనే పదానికి సంపూర్ణతను కలుగజేయుటలో ఆమె జీవితమే ఒక సజీవ సాక్ష్యం. ఎవరైనా క్రీస్తును నమ్ముకున్నావా? అని ప్రశ్నించినప్పుడు, చదువు రాని కారణంగా బైబిల్‌ని చదవలేదు, ప్రసంగాలు చేయలేదు అని వేదన చెందుతూ ఉండేది.

బైబిల్ చదవలేనంత మాత్రాన, ప్రసంగాలు చెయ్యలేనంత మాత్రాన క్రీస్తుని నమ్ముకోలేదనుకోవటం అజ్ఞానం. "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించు" అన్న వాక్యాన్ని తన జీవితం ద్వారా పదిమందికి అర్ధమయ్యేటట్లు చేసిన నిజ విశ్వాసి – మా అమ్మ! ఒక కూతురుగా, భార్యగా, కోడలుగా, తల్లిగా, అత్తగా, అమ్మమ్మగా, నాయనమ్మగా, అందరి మన్ననలను పొంది "స్త్రీ" యొక్క అర్ధానికి సంపూర్ణతను కలుగజేయటంలో ఆమె జీవితమే ఓ నిలువెత్తు సాక్ష్యం.

ఇట్టి తల్లిదండ్రులకు బిడ్డలమైన మేము మళ్ళీ జన్మంటూ ఉంటే వీరికే బిడ్డలుగా జన్మించాలని మనసారా కోరుకుంటాము. ఇటువంటి తల్లిదండ్రులను ప్రసాదించిన ఆ క్రీస్తు భగవంతునికి సర్వదా ఎంతో ఋణస్థులమై ఉన్నాము. నేను దైవలేఖన గ్రంధాన్ని ప్రార్ధనా పూర్వకముగా పఠిస్తున్న ప్రతిసారీ సామెతలు 31 అధ్యాయములోని ఈ క్రింది వచన భాగములలో చెప్పబడినట్లుగా మేము మా తల్లిని గూర్చి హృదయపూర్వకముగా చెప్పుకొనుచున్నాము.

**గుణవతియైన** భార్య దొరుకుట అరుదు, అట్టిది ముత్యము కంటె అమూల్యమైది.
ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మికయుంచును.
అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు.
ఆమె తాను బ్రదుకు దినములన్నియు
అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు.
తన చేతులార పనిచేయును.
ఆమె చీకటితోనే లేచి, తన ఇంటివారికి భోజనము సిద్ధపరచును.
తన పనికత్తెలను బత్తెము ఏర్పరచును.
ఆమె నడికట్టుచేత నడుము బలపరచుకొని
చేతులతో బలముగా పనిచేయును.
దీనులకు తన చెయ్యి చాపును, దరిద్రులకు తన చేతులు చాపును.
తన పెనిమిటి దేశపు పెద్దలతో కూడ కూర్చుండును.
గవినియొద్ద పేరుగొనినవాడై యుండును.
బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు.
జ్ఞానము కలిగి తన నోరు తెరచును.
కృపగల ఉపదేశము ఆమె బోధించును.
ఆమె తన ఇంటివారి నడతలను బాగుగా కనిపెట్టును.
పనిచేయకుండ ఆమె భోజనము చేయదు.
ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు.
చాలామంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించు చున్నారు గానీ
వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును.
అందము మోసకరము, సౌందర్యము వ్యర్ధము
యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడ బడును.
చేసిన పనినిబట్టి అట్టి దానికి ప్రతిఫలమియ్యదగును.
గవునులయొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును.

**(సశేషం)**

# శారా అబ్రాహాము

శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ

ఏసుప్రభువులో ఒక మెట్టు మేము పైకి ఎక్కాము. ఎన్ని మేలులు పొందామో చెప్పాలంటే మా జీవితకాలం సరిపోదు.

నిజం చెప్పాలంటే ఏసు క్రీస్తులో ఆదరణ, జాలి ఉంది. అది అనుభవిస్తేనే తెల్సుకోగలరు. మా కుమార్తెకి ట్రీట్‌మెంటు చేయిస్తున్న ప్రారంభనెలలో పరిచయం లేని ఒకరిని అప్పుగా (ఆ హాస్పిటల్‌లోనే వారి భార్య ఉంది. మా పాపని వారు చూశారు. ప్రార్థన చేసి ఎంతో సిగ్గుపడిన వారముగా తెలియని (ధనవంతులు) వ్యక్తులను) అడిగాను. మీ పాపకి ఇస్తున్నామంటూ రెండు వేలు ఇచ్చారు. ఎంత చెప్పినా (వద్దన్నాను) వినలేదు. "మీ కెవరికీ కాదండీ! ఆ పాపకి ఇవ్వాలని అనిపించింది. మీరేం గిల్టీగా ఫీలవ్వొద్దు" అని అన్నారు. ఎంతో ఆశ్చర్యపోయాను. అదే నా ఫస్టు అనుభవం. జీసస్ చేసిన సహాయం కాకినాడలోనే హైదరాబాద్‌లో టార్నాకలో ట్రీట్‌మెంటు చేయిస్తున్న సమయంలో నా కాలిలో గాజు పెంకు వలన వారం రోజులు వాచిపోయి నడువలేక కుంటుతున్నప్పుడు ప్రక్కింటివారు "సెప్టిక్ అయివుంటుంది. ఇంత వాచిపోయింది. డాక్టరు దగ్గరికి వెళ్ళండి" అని సలహా ఇచ్చారు. కేవలం ప్రార్థనసూనె ప్రార్థనలతో స్వస్థత పొందాను. హల్లెలూయా!

హైదరాబాద్‌లో (87,88) ఆర్థిక పరిస్థితుల వలన అనుకోని విధంగా మీటర్ ఫ్యాక్టరీలో జాబు వచ్చింది. దేవుడు ఆర్థికంగా సహకారం ఇచ్చాడు. బేబి వాళ్ళ బాబు స్కూల్ కెళితే, నేను ఫ్యాక్టరీ కెళితే మా జ్యోతిర్మయి ఇంట్లో కూర్చుని వీధిలో వాళ్ళని చూస్తూ ఉండేది. నా తెలుగు మీడియం స్టాండర్డ్ తో కాకినాడ మా ప్రాంతంలో ట్యూషన్ టీచర్‌గా (మా పిల్లలకి చెప్తున్నందువల్ల ఇరుగుపొరుగువారు) నన్ను ఫిక్స్ చేశారు. ఆ హైదరాబాద్‌లో దేవుని కృప వలన బెంగాలీ, ముస్లిం అమ్మాయిలకి తెలుగు మాత్రమే వారానికి రెండు సార్లు ట్యూషన్ చెప్పటానికి దేవుడు మరో మార్గాన్ని ఏర్పరచాడు. "నీ ట్యూషన్ వలన ఫస్టు వచ్చింది" అని ఆ ఇద్దరి పాపల తల్లిదండ్రులు నన్నెంతో గౌరవమర్యాదలతో ఆదరించారు. ఎవరి శక్తి ఎలాంటిదో వారి శక్తికి తగినట్టుగా వారు చూస్తారని దేవుని ఏర్పాటు బయలు పరచబడింది. దేవునికి స్తోత్రములు!

ఆ సమయంలోనే మావారు ఎం.ఒ. పంపించు తానని వెళ్ళి కాకినాడ నుండి ఎం.ఒ. పంపిలేదు. ఆ వారం రోజులు ఇంట్లో అవసరాలకీ, పాపకి ఖర్చులకి (తెలియని క్రొత్త వాళ్ళ మధ్య మేం ఉండేది.) ఎంత నలిగిపోయామో దేవునికే తెలుసు. కన్నీటితో ప్రార్థన చేసుకునేదాన్ని. ఏ కారణము చేత డబ్బులు పంపలేదో అని భయంకరమైన ఆలోచనలు వచ్చాయి. వారం తర్వాత వచ్చారు. ఆ ముందు రోజు స్వప్నంలో 'ఆయన రావటమే కాళ్ళు కడుగుకుంటూ ఎం.ఒ. నాకే రిటర్న్ అయిందమ్మా! డోర్. నెం. రాయడం మరిచాను. తిరిగి వచ్చేసింది అన్నారు మా పాపతో'. కల అలా నాకు వచ్చింది. మర్నాడు సరిగ్గా అలాగే, అదే మాట చెప్పారు. డోర్ నెంబరు మర్చిపోయారట రాయడం.

89లో బస్ ఆపేసి కొందరు నక్సలైట్స్ మా వారినీ, డ్రైవర్‌నీ, ప్రయాణీకులనీ బెదిరించి మావారి దగ్గర (అప్పట్లో కండెక్టరు ఆయన) క్యాష్‌బ్యాగ్ లాక్కొని పోయారట. ఇద్దర్ని కాల్చి పారేస్తే మా పరిస్థితి ఏమవును? దేవుని కాపుదలే కదా!

సర్వప్రాణులకీ ఆయన ఆశీర్వాదాలున్నాయని మా కుక్క వల్ల తెల్సుకున్నాను. మా ఐదు సంవత్సరాల కుక్కకి కేన్సర్. మనుష్యులకే తగ్గదు కేన్సర్. "కుక్కకి చావటానికి ఇంజక్షన్ చేస్తాం" అన్నారు డాక్టర్లు. ఎంతో దీనంగా ప్రార్థించాను. ఆ కుక్కకి మరో ఐదు సంవత్సరాలు జీవం ఇచ్చాడు యేసయ్య. ఇంజక్షన్ (డెత్) లేకుండా!

2005లో మా కుక్కకి బయట ఊరకుక్క కరిచి నందువల్ల మా కుక్కకి ఒక పుండు అయి, ఒళ్ళంతా ప్రాకి తోక ఊడిపోయేలా త్రాడులా అయి, బొచ్చు అంతా ఊడిపోయి చాలా అసహ్యంగా, భరించలేని వాసన. అలాగయిపోతే మేం సహించలేక దుఃఖంతో వెటర్నిటీ డాక్టర్ దగ్గరికి వెళ్తే "చనిపోతున్న కుక్కని తెచ్చారేంటమ్మా! వాసన

వస్తుంది. ఇది కూర్చోలేకపోతోంది. దీనికి ట్రీట్‌మెంట్ వద్దు. వేస్టు" అన్నాడు ఆ డాక్టరు. "దయచేసి మంచి ఖరీదైన మందులు రాయండి. మేము ప్రార్థన చేసి యేసయ్యని వేడుకుంటాము" అని బ్రతిమలాడాను. అంతే మా బాబు శ్రద్ధగా మందులు వాడాడు. దేవుని శక్తితో ఆ మందులు ఫలించి, అది బ్రతికి, మూడుసార్లు పిల్లల్ని పెట్టడం, ఇరుగు పొరుగువారు చూసి ఆశ్చర్యపోయి మెచ్చారు. యేసయ్యా దేవునికి వందనాలు!

1990 మరియు 1999 విపరీతమైన నడుంనొప్పి వచ్చి వంగలేక, లేచి నడువలేక చాలా దుఃఖించేదాన్ని. స్కానింగ్‌కి వెళ్ళి చెకప్ చేయించుకోమని సలహాలు ఇచ్చారు. అవన్నీ త్రోసిపుచ్చి కేవలం యేసయ్య దీవెనలు ప్రార్థన ద్వారా మంచి స్వస్థత పొందాను. 1996లో మా బాబుకి పచ్చ కామెర్లు వచ్చి శరీరం, కళ్ళు, మొహం (యూరిన్ పచ్చగా) మారాయి. ప్రార్థనలతో – పెరుగన్నం, చక్కెరకేళీలతో స్వస్థత కలిగింది. "వెల్ల" మందుకి వెళ్ళలేదు.

1987లో పాపకి ట్రీట్‌మెంటులో అడ్‌మిట్ అయి ఉండగా యూరిన్ బంద్ అయి చాలా ప్రయోగాలు చేసి, మందులు వాడి, ఇక డాక్టర్లు చాలా ప్రయత్నాలు చేసి "మా ప్రయత్నం మేము చేశాము" అని విచారించారు. "నాకు స్థితి లేదు తండ్రీ! నా కుమార్తెకి విరుగుడు జరగాలి. నాకు అతివిలువైన బొట్టుని నీకే విడిచి పెడ్తున్నాను" అని ఏడుస్తూ ప్రార్థించాను. దేవుడు నా కన్నీటి ప్రార్థన విన్నాడు. పదహారు సార్లు యూరిన్ పాసయ్యింది. హల్లెలూయా! రక్షణ ఆ తర్వాత ఏడు మాసములకు తీసుకున్నాము. ఇరవై నాలుగు నెలలు ఆర్థిక, శారీరక, మానసిక, ఆందోళనలతో రెగ్యులర్‌గా హాస్పిటల్‌లో పాపతో ఉన్నందున నాకెటువంటి అనారోగ్యం రాలేదు. దేవునికి వందనాలు.

ఈ రోజుల్లో ఆడపిల్లలకి లక్షలు పోసినా లక్షణమైన సంబంధాలు లభ్యం కావడంలేదు. అన్నిరకాల వ్యసన పరులుగా ఉంటున్నారు. కానీ నా రెండవ కుమార్తెకి యేసయ్య మంచి జీవితాన్ని ఇచ్చారు. కోరి (అన్యుడు) మా అల్లుడుగారు – వివాహం కోసం రక్షణ పొంది, వివాహం చేసుకున్నారు. వన్ సైడ్ ప్రేమే! అరేంజ్ అండ్ లవ్ మ్యారేజి. మా బేబికి వర్ణాంతర, క్రైస్తవ వివాహం యేసయ్య కృపతో ఘనంగా పాస్టర్లతో జరిపించాము. ఇపుడు మా అల్లుడు మంచి విశ్వాసిగా అయ్యారు. ఎంతో భక్తితో అత్త వారందరూ ప్రేమగా ఉంటారు. ఇదంతా యేసయ్య దీవెనల వల్లే కదా! హల్లేలూయా!

కొన్ని సంవత్సరాల(12) క్రితం ఒక ఉద్యోగ నిమిత్తం పాతికవేలు సిద్ధపరిచారు అల్లుడుగారు కరుణాకర్. కానీ ఆ పై అధికారి ఉన్నందువల్ల మా అల్లుడు ఆ జాబులో సెలెక్ట్ కాలేదు. తిరిగి పాతికవేలు అల్లుని చేతికి వచ్చేశాయి. ఇదెంత ఆశ్చర్యకార్యమండీ!

స్కూటర్‌యాక్సిడెంట్ వల్ల కాలి బొటన వ్రేలు దెబ్బ తగిలి వారం రోజులు రెస్టు తీసుకున్నారు. హాస్పిటల్‌లో జాయిన్ కాలేదు. 2010లో ఒక మీటింగ్ నుండి వస్తుండగా పెద్ద వర్షం కరెంటు పోయి ఆ చీకటిలో కళ్ళజోడు (మరచి) లేకపోయినా ప్రార్థన చేసుకుంటూ సురక్షితంగా ఇంటికి చేరానని ఆశ్చర్యపడినారు మా వాళ్ళు!

మా 5సంవత్సరాల మనవడికి జ్వరం, వాంతులు తగ్గక స్కానింగ్ అన్నారు. ఏ రిమార్క్ ఉండ కూడదని, రిపోర్ట్‌గుడ్ అని ఉండాలని ప్రార్థించాను. నిల్ అని వచ్చింది. ఈ నిజమైన దేవుని గురించి ఎంతని చెప్ప మంటారు? మా అల్లుడిగారికి కూడా అద్భుత సాక్ష్యాలు ఉన్నాయి.

ఇది చదువుతున్న విశ్వాసులకైతే ఆనందంగా, తృప్తిగా ఉంటుంది. కానీ అన్యులకీ, నామకార్థ క్రైస్తవులకీ, ఈ సత్యాలన్నీ నిజమా? అని సంశయము రావొచ్చు.

మా మనవడు ఉదయ్‌కి శరీరంపై దద్దుర్లు ఏడు సంవత్సరాల వయసులో వచ్చాయి. ప్రార్థన నూనె మాకు మందు అయి స్వస్థత ఇచ్చింది.

నా అజాగ్రత్త వలన మసిగుడ్డ స్టౌ దగ్గర వెలుగు తుండగా పూరి చేయటం, పాలుతో గిన్నె స్టౌపై మర్చిపోయి కూటానికి వెళ్ళటం – పాలు మరిగి, గిన్నె మాడి, పెద్ద మంట రావటం, కొళాయి లీక్ అయి కాగిన నూనె పడి స్టౌ చాలా పెద్ద మంటలు రావటం, మరోసారి మసిగుడ్డ వలన దాని మంట నా చీరకి తగిలి మంట పెద్దది కావటం, ఏ ప్రమాదములు వంటగదిలో జరుగకుండా యేసయ్య ఎన్నో విధాల కాపాడినాడు.

**(సశేషం)**

# గొల్లపల్లి నతానియేలు



తన స్వాధీనపు పిల్లలను, బీర్ దొరగారి కప్పగించి, విద్య నేర్పించి, సువార్తకు సహాయపడునట్లు చేశారు. జేమ్సు, సత్యవేదమ్మ గార్ల పెండ్లికి "మంగళము మహిమ యెహోవా" అను కీర్తనను రచించారు. కుమారుడు యోహానుకు మత్తే వెంకటస్వామి గారి కుమార్తెతో పెండ్లి చేశారు. అంద్రెయ్య గారనే కుమారునికి సుందరమ్మను పెండ్లిచేసి, రెవ.జె.యి. డేవిస్ దొరగారికి అప్పగించగా అంద్రెయ్యగారు రామచంద్ర పురం బోర్డు స్కూలు మాస్టరు గాను, సుందరమ్మగారు కాక్షెట్ బాలిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని గాను పనిచేశారు.

అన్నమ్మ అనే కుమార్తెను కాకినాడలోని మిషన్ ఇలాకా మేస్త్రీ విప్పర్తి పేతురు గారికి పెండ్లి కిచ్చారు. దావీదు గారనే కుమారునికి నాగాబత్తుల వీరాస్వామి గారి కుమార్తె ఆలీసమ్మను పెండ్లి చేయించారు. ఈ భక్తునికి దేవుడు యోహాను, దానియేలు, యోసేపు, ఇస్సాకు, అంద్రెయ, యాకోబు, దావీదు అనే ఏడుగురు కుమారులను, అన్నమ్మ, మరియమ్మ, జమాయమ్మ అనే కుమార్తెలను ఇచ్చారు. వీరంతా ఈ సంఘానికి చెందినవారే. ఈ సంఘానికి చేరిన మరియొక ముఖ్యుని గూర్చి ఇక్కడ నొక్కి వక్కాణించవలసి యున్నది. ఆయన నతానియేలు గారి తండ్రి బ్రహ్మజీ- క్రైస్తవ మత ద్వేషి, హిందూ మతప్రియుడు. తన కుమారుడు క్రైస్తవుడైనది మొదలు కుమారుని చూచుటకైనా రాలేదు. అప్పుడు – తల్లిదండ్రుల కన్న చాలా తన ప్రేమ మన మీద తప్పకుండా నుంచు పరమ తండ్రి యవునా యేసుడేసు అనే చరణము "యేసు క్రీస్తు దొరికెనని ఏమి కొదువింకేమి భయము" అనే కీర్తనలో పొందుపర్చారు.

క్రీస్తు మతాన్ని బహుగా దూషించి దాని విడిచి పెట్టవలసిందని బహువిధాల పలువురచేత చెప్పించి కుమారుని మార్చడానికి ప్రయత్నించారు. గాని విఫల మనస్కుడై తానొకటి తలస్తే దైవం మరొకటి తలచుచున్న లోకోక్తి వలె తాను కూడా క్రీస్తును నమ్మి కుమారుని మతస్థుడగుట జరిగింది. నిజమైన భక్తుని ప్రార్థన ఫలించ కుండా ఉంటుందా? కనుక తండ్రిగారు, తల్లిగారు బాప్తీస్మం పొందారు. బ్రహ్మజీ అనే పేరు మారి మేషక్కు అనే క్రైస్తవ పేరు పొందారు. ప్రతి ఆదివారం మల్లావరం నుండి 8 మైళ్ళు నడిచి ఆరాధనకు శుభద్రాపురం వచ్చేవారు. కోటిపల్లి తీర్థంలో సువార్తికుల కొరకు పాకలు, పందిర్లు కట్టడానికి తాను కూడా సహాయం చేసేవారు. కఠినుడైన తండ్రి మారినందుకు నతానియేలు గారు హృదయానంద భరితు డయ్యాడు. దేవునికి ఎంత కృతజ్ఞత స్తోత్రం చెల్లించాడో వివరించ శక్యం కాదు. ఆయన చేసిన ప్రార్థన, రాల్చిన కన్నీరు వ్యర్థం కాలేదు. దేవుడెంత గొప్పవాడో ఆలోచించండి. దేవుడెంత గొప్పవాడో!

ఉదయం 8 గంటలకు వారి ప్రార్థనా స్థలంలో కుటుంబమంతా ప్రార్థన కొరకు కూడుకొనేవారు. చదువు కొన్న ప్రతి వారి చేతిలో ఒక్కొక్క బైబిలు ప్రతి ఉండగా, వరుసగా రెండేసి వాక్యాలు వల్లించిన మీదట నతానియేలు గారు చదువబడిన అధ్యాయంలోని ముఖ్యాంశాలు చెప్పి వారికి వాక్యమంతా విపులంగా వినిపించి నేర్పించేవారు. అదే రీతిగా రాత్రియందు కూడ కూడుకొని మిక్కిలి దీక్షతో దేవునికి మొరబెట్టుచూ మధ్య రాత్రి వరకు సభలు జరిపించే వారు. ఆదివారంనాడు చుట్టుప్రక్కల గ్రామాల నుండి క్రైస్తవులందరూ ఇక్కడికి చేరేవారు. కాలేరు, వడ్ల మూరులో గ్రామాలనుండి క్రైస్తవులందరూ ఇక్కడికి చేరువారు.

కాలేరు, వడ్లమూరులో కొందరు కమ్మ స్త్రీలకు బాప్తీస్మమిచ్చారు. చిట్టచివరకు కాలేరులో బక్కె బుల్లయ్య ఇంటి దగ్గర ఒక ప్రార్థన స్థలం కట్టించి అక్కడ ఆదివారపు సభలు క్రమంగా జరిపిస్తూ వచ్చారు. దీని చదివే సోదరుడా, సోదరీ, నతానియేలు గారి వలెనే మన కుటుంబ ప్రార్థనలు జరిపిస్తున్నామా? లేక నిర్లక్ష్యంగా ఉంటున్నామా? మనలను పరీక్షించుకుందాం. క్రైస్తవులందరూ కుటుంబ ప్రార్థన విషయంలో నులివెచ్చగా ఉన్నారేమో!? కుటుంబానికి

ఆశీర్వాదం కలిగేలా కుటుంబ ప్రార్థనలు అవసరం. నతానియేలు గారనుసరించిన ఈ మంచి పద్ధతిని క్రైస్తవ కుటుంబాలన్నీ అనుసరించి ఆశీర్వాదం పొందును గాక!

నతానియేలు గారు ప్రతిదినం ఎక్కువ కాలం ఏకాంత ప్రార్థనలో గడిపేవారు. ఆయనను చూడడానికి ఎవరైనా పొరుగు గ్రామం నుండి గాని, లేక ఉన్న ఊరి నుండి గాని వచ్చిన యెడల ఆయన ప్రార్థన గదిలోనికి వెళ్ళకముందే ఆయనను దర్శించాలి, లేని యెడల ఆ దినానికతడు తిరిగి ఇంటికి నెమ్మదిగా వెళ్ళిపోవలసిందే. ఆయన తన నియామక రహస్య ప్రార్థనాగృహం లోనికి వెళ్ళినట్లయితే ఆ రోజు ఆయన దర్శనం దొరుకుట దుర్లభం. "నీవు ప్రార్థించునపుడు నీ గదిలోనికి వెళ్ళి నీ తలుపు వేసి రహస్యమందున్న నీ తండ్రిని గూర్చి ప్రార్థించు. అప్పుడు రహస్యమందు చూచే నీ తండ్రి నీకు ప్రతిఫలమిస్తాడు" అనే వాక్యం ప్రకారం నతానియేలు గారు చేయుచూ వచ్చారు.

ఏకాంత ప్రార్థన యందెంత శక్తి ఉందో కవి గ్రహించినట్లు ఎల్లరునూ గ్రహించవలసిందే. ఏకాంత ప్రార్థనలు చాలా క్రమంగా చేసేవారు. విసుగు, విరామం లేకుండా తలుపు వేసుకొని మోకాళ్ళ మీద గంటల కొలది ప్రభువుతో సహవాసం చేసేవారు. సదా మోకాళ్ళు నేలనాను కొని ఉండుటచే అక్కడ కాయలు కాచిన ఉదంతం అనేకులు ఎరుగుదురు. ఆయనకు ఏదైనా కోరిక కలిగితే అది ప్రభువు చిత్తమునకు అనుకూలమా? ప్రతికూలమా? అని వెంటనే తెలుసుకొనేవారు. ప్రభువు చిత్తము తనకు తెలిసే వరకు పట్టుదలతో వేడుకొనేవారు. తన కోరిక నెరవేరే వరకు మహాదేవుని రాత్రింబగళ్ళు గోజాడేవారు. తన విజ్ఞాపనకు ప్రత్యుత్తరం వచ్చు వరకు పూర్ణ విశ్వాసంతో ప్రార్థించేవారు. దీనికి సాదృశ్యం ఒక చిన్న వృత్తాంతం.

నతానియేలు గారు అవసానదశలో చాలా దీన స్థితిలో ఉండేవారు. అప్పుడప్పుడూ సహాయం పంపే హీలిస్ దొరగారు పరలోక గతులయ్యారు. పిమ్మట సహాయం పంప పూనుకొనిన దెబోరాస్ మిస్సమ్మ గారు స్వదేశానికి వెళ్ళవలసి వచ్చింది. అప్పుడు జె.యస్.మక్రె దొరగారు సహాయం పంపుట కారంభించిరి. అయితే ఆయనకు ఆరోగ్యము సరిలేక స్వదేశమునకు వెళ్ళిపోయారు. ఈ కారణాల చేత నతానియేలు గారికి ఇబ్బంది కలిగింది. ప్రభువు సహాయము పంపించే వరకూ ప్రార్థనలో నిలిచేవారు కాని ఎన్నడునూ ఎవరినీ అడుగలేదు. స్నేహితులడిగినపుడు "ప్రభువింకా పంపలేదు, పంపిస్తారు, ప్రార్థిస్తున్నాను" అని జవాబు చెప్పేవారు. తగిలిన చోటనే మళ్ళీ దెబ్బ తగులునన్నట్లు దైవికముగా పేద స్థితిలో వచ్చిన ఈయనకు ఉపకార వేతనములు కూడా నిలిచిపోయాయి.

కుమారు లేడుగురిలో అయిదుగురు చనిపోగా మిగిలిన అంద్రెయ, దావీదు గార్లు కాకినాడలో నివాస మేర్పరచుకొని చేతిపని ద్వారా కొంత ధనమార్జించుచుండిరి. నిర్బలుడైన తండ్రిగారిని తమ చెల్లి మరియమ్మ వద్ద ఉంచుటకు మనసొప్పక, తమకు దూరముగా కాలేరు నందుంచనిష్టపడక ఆయనను తమ వద్దకు రమ్మని బహు విధాలుగా కోరారు. ఎందుకనగా నతానియేలు గారు మిక్కిలి వృద్ధాప్యములో ఉన్ననూ చుట్టుపట్లనున్న గ్రామాలకు ప్రసంగం నిమిత్తం వెళ్ళక మానేవారు కారు. అలాంటి సమయంలో మండు వేసవిలో అధిక ఎండల తాకిడికి తట్టుకోలేక మార్గంలో పడిపోయినచో ఆయనను సంరక్షించు వారుండరని భయపడి కాకినాడకు రమ్మన్నారు.

ఒకవేళ స్వగ్రామంలోనే మృతి చెందాలనే కోరిక ఉండినను ముఖ్యంగా తాను కాకినాడ పోకుండుటకు కారణం – అక్కడ తనకు రహస్య ప్రార్థన గది లేనందున అని జవాబు చెప్పేవారు. మరియొకసారి తమ్ముని కుమారు డైన సామ్యేలు గారు వృద్ధులైన ఆయన అక్కడ ఉండినచో తగిన సదుపాయాలు జరుగలేవు. కనుక కాకినాడకు అన్నయ్యల దగ్గరకు వెళ్ళవలసిందని ప్రాధేయపడగా "నాయనా! నాకు రహస్య ప్రార్థన కొరక చిన్నగది నిర్మించి, తదనంతరం నా దగ్గరకు రమ్మని పిలువుమ"ని బదులు చెప్పారు.

**(సశేషం)**

మనకు కానీ, మరెవ్వరికైనా కానీ ఎంతో కీడు చేసిన వ్యక్తిని చూసినా, అతను ఏ ఆపదా లేకుండా జీవించ టం చూసి మనం – దేవుడు ఎందుకు ఇతనిని శిక్షించలేదు? ఇతనికి ఏ రోగం రాలేదే? అని అనుకుంటాము.

మొదటిది – దేవుడు ఎందుకు నన్ను, నిన్ను ప్రేమించినట్లుగానే అతని ప్రేమిస్తున్నాడు. అది దేవుని ప్రేమ. మనుష్యులకు అర్ధంకాని ప్రేమ.

రెండవది – అతని అంతరంగములో అతను ఎటువంటి క్షోభననుభవిస్తున్నాడో – మనుష్యులకు బయటకు కనిపించని రోగాలు అతను ఎన్ని అనుభవిస్తున్నాడో మనకు తెలియదు.

తప్పిపోయిన కుమారుని కథలో చిన్న కుమారుని చూసి అన్న బాధపడుతున్నాడు. కాని చిన్న కుమారుని పరిస్థితి ఎలా ఉంటుందో, చిన్నకుమారుడు ఇంటికి రావటం వలన పెద్ద కుమారునికి ఎంత హోదా వచ్చిందో అతను ఆలోచించలేదు.

పెద్ద కుమారునికి మంచితనము ఉన్నది. కానీ దేవుని సహవాసము లేదు. దేవునితో సహవాసం లేకుండా ఎవరూ ఈ లోకములో సంతోషంగా జీవించలేరు.

ఆ తర్వాత మరియొక ధనవంతుని గురించిన కథ ప్రభువు ప్రారంభించాడు. తన ఆస్థిని కాపాడటానికి, వృద్ధి చెయ్యటానికి, తన ఇష్టానుసారముగా ఖర్చుపెట్టటానికి ఒక యోగ్యుడైన గృహనిర్వాహకుని ఏర్పాటు చేసియున్నాడు.

గృహనిర్వాహకుడు యజమాని యొక్క మన్ననలు పొందాడు. కాలం గడిచే కొలది యజమానుని ప్రవర్తనను బట్టి గృహనిర్వాహకుడు ఈ జీవనానికి అలవాటుపడ్డాడు. తన భవిష్యత్తు కొరకు ఏమీ దాచుకోలేదు గానీ, తన సొంతానికి తను విలాస జీవితానికి ఇప్పుడు అలవాటు పడ్డాడు. అయితే గృహనిర్వాహకునికి ఇష్టం లేకపోయినా, డబ్బు ఖర్చు అవుతుంది.

డబ్బు ఏ రకముగా మన దగ్గరకు చేరినప్పటికి అది అన్యాయం చేస్తుంది. అందుకే దానిని అన్యాయపు సిరి అన్నాడు ప్రభువు.

ఇంతకుముందు గృహనిర్వాహకుడు తన సొంతా నికి యజమానుని సొమ్ములు ఎక్కువ ఖర్చుచేశాడు. ఇప్పుడు గృహనిర్వాహకుడు యజమాని సొమ్ముతో స్నేహితులను సంపాదించు కొంటున్నాడు.

ప్రపంచములో ఏదీ శాశ్వతము కాదు. అంటే డబ్బు అసలే శాశ్వతము కాదు. మన దగ్గర అది ఉన్నప్పుడు దానిలో మనం తినకుండా, ఇతరులు తినేటట్లుగా ఉపయో గించాలి లేదా దేవుని పనికొరకు ఖర్చు చెయ్యాలి. అప్పుడు పరలోకములో మన డబ్బు పెరుగుతుంది.

ఈ మాటలు వినిన పరిసయ్యులు యేసును పరిహసించారు. ఆయన మాటలను పరిసయ్యులు, శాస్త్రులు, సద్దూకయ్యులు, హేరోదీయులు వినినంత శ్రద్ధగా మరొకరు వినుండరేమో!? అనిపిస్తుంది.

పరిసయ్యులు, సద్దూకయ్యుల కంటే ధనవంతులు కారు. అయినా వారి వేషధారణ చాలా గొప్పగా ఉంటుంది. గొప్పగా కనబడాలని వారి తాపత్రయము.

కనుక ఆయన – మీరు మనుష్యుల యెదుట నీతిమంతులు అని అనిపించుకొనువారు, కానీ దేవుడు మీ హృదయములను ఎరుగును.

మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము.

ఘనత, మహిమ, ప్రభావము దేవునికి చెందినవి. ఘనతను మనం సంపాదించితే ప్రక్కదారిని వెళ్ళాల్సిందే! ఘనత దేవుని వలన కలుగుతుంది. నన్ను ఘనపరచు వారిని నేను ఘనపరచుదును అన్నాడు ప్రభువు. దేవుడు ఘనపరిస్తే ఈ లోకములో మరెవ్వరు అలా ఘనపరచగలరు? శత్రువైన హామాను చేతనే మొర్దెకైకి రాజవస్త్రములు తొడుగచేసి, రాజ గుఱ్ఱము మీద ఎక్కించి, రాజవీధిలో నడిపిస్తూ రాజు ఘనపరచ నపేక్షించువానికి ఈ రీతిగా చేయబడును అని చెప్పించాడు.

**(సశేషం)**

సాక్ష్యము

# బండ క్రింద ఉన్న ఓ పావురమా!

సేకరణ - యోగేశ్వరరావు గారు

మా ఇంటి పేరు 'పరస'. నా పేరు బుచ్చయ్య. తల్లి కోటమ్మగారు, తండ్రి నాగూర్‌బాబు. నరసారావుపేట వాస్తవ్యులు. ఆదినుంచి గౌడ కులానికి సంబంధించిన వాళ్ళము. స్వగ్రామము చిలకలూరిపేట. అయితే మా నాన్న గారిది చిలకలూరిపేట., అమ్మగారిది నరసారావుపేట. మా నాన్నగారు చనిపోతే మమ్మల్ని నరసారావుపేట. తీసుకొని వచ్చారు మా పెదనాన్నగారు. వీరంతా పక్కా విగ్రహారా ధికులు. ఆ రోజుల్లో ప్రతి గుడిలో 116రూ. 1016రూ. కడుతూ ఉండేవారు. నేను కూడా (బుచ్చయ్య) శివునికి, షిరిడి సాయిబాబాకి మొక్కుతూ ఉండేవాడ్ని. వీళ్ళు ఎలా చేస్తున్నారో నేను అలానే ఉన్నాము.

ఒకటవ తరగతి నుంచి ఏడు వరకు మునిసిపల్ హైస్కూల్ నరసారావుపేటలో చదివాను. డిగ్రీ యస్.యస్. ఎన్. కళాశాలలో చేరి యన్.సి.సి. లో చేరి అండర్ ఆఫీసర్ గా చేస్తూ కాశ్మీర్ మరియు లోకల్‌లో కూడా క్యాంప్, ఆల్‌ఇండియా సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ నిమిత్తం కాశ్మీర్ వెళ్ళాను. భయంకరమైన చలిలో కూడా వారు పెట్టిన నియమాలను పాటించాను. రూరల్ ఆఫీసర్‌గారు వెంటనే రిక్యూర్‌మెంట్ చేసుకోవడానికి రమ్మన్నారు. నా తల్లిగారికి నేను ఒక్కడినే కుమారున్ని కాబట్టి ఆమె భయపడి - వద్దు అనినది. కానీ జనరల్ మేనేజరు గారు నీకు కుదిరితే రమ్మన్నారు. ఏడవ ఫారం చదివే కాలంలో విడుతూరి సూర్యం గారి ఆధ్వర్యంలో వజ్రాలు వనితలు, కుక్కలున్నాయి జాగ్రత్త అను రెండు సినిమాలలో నటించుటకు నన్ను పిలిపించినప్పటికీ నా తల్లిగారు నిరాకరించడం వలన నేను వెళ్ళలేకపోతిని. ఈ విధంగా ఎంతో విలువైన రెండు సందర్భాలను పోగొట్టుకున్నాను. బాల్యం నుండి కూడా శివుడు, షిరిడి సాయిబాబా అను దేవుళ్ళను ఇష్టంగా ప్రతిరోజు పూజిస్తూ ఉండేవాన్ని. బ్రాహ్మణ పూజారి గారు అయిన నరసింహారావుగారి దగ్గర అర్చకత్వం కూడా నేర్చుకున్నాను. మంత్రాలలో నేను ప్రావీణ్యమును పొందాను. ప్రతిరోజు ఉదయాన్నే జపాలు చేస్తూ ఉండేవాడ్ని. ఈ విధంగా నా కాలాన్ని గడుపుతూ ఉండేవాన్ని. నా డిగ్రీ పూర్తి చేసుకున్న తరువాత ఆర్.టి.సి.లో కండెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించాను.

బ్రాహ్మణ పూజారులు ఏవిధంగా అయితే వాళ్ళ శరీరానికి గంధకాలు, విభూధి బొట్టు పెట్టుకొనే వాళ్ళో అలా నేను కూడా పెట్టుకొనేవాడ్ని. అలానే ఉదయం పూట పూజ చేసే సమయంలో దేవుని విగ్రహాల ముందు ఆకు, వక్క, పండ్లు, మరియు కర్పూరం, అగ్గిపెట్టె, పటాల దగ్గర పెట్టి పూజ చేసేవాడ్ని.

ఏడవ ఫారం పూర్తి అయిన తరువాత తల్లి దండ్రులు నిశ్చయించిన అమ్మాయితో వివాహం జరిగింది. గుంటూరు కాపురస్తులు తుల్లూరి రాములుగారి ప్రధమ కుమార్తె అయిన కృష్ణకుమారితో నాకు వివాహం జరిగింది. మా అత్తగారి పేరు కోటేశ్వరమ్మ. మాకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారడు. పెద్ద కుమార్తె - నాగమణి, రెండవ కుమార్తె - నాగలక్ష్మి, కుమారుడు - నాగూర్ బాబు, మూడవ కుమార్తె - జ్యోతి.

వీరు చదువుతున్న సమయంలో నాకు ఆర్.టి.సి. డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తూనే నా దినచర్య చేస్తున్న సమయంలో దోమకాటు వలన నా కుడి చేతికి బోదవ్యాధి వచ్చినది. దీని వలన విపరీతమైన జ్వరం వస్తూ ఉండేది. నా పై అధికారికి సెలవు కొరకు అర్జీ పెట్టాను.పై అధికారి నిర్లక్ష్యం వల్ల నా అర్జీని పై అధికారులకు పంపించకుండా పోగొట్టారు. ఆ అర్జీ పోయిన సమయంలో నేను దేవుని యొక్క దర్శనాన్ని చూడటం జరిగింది. ప్రతి రోజు దినచర్యలో భాగంగా నా ఇష్ట దైవాల ముందు అర్చన కోసం కర్పూరం వెలిగించడానికి అగ్గిపెట్టె కోసం చూస్తుంటే క్రొత్త నిబంధన కనపడింది. అది చూసి చాలా కోపంతో ఎవరు ఇక్కడ పెట్టింది దీనిని? అని నా కుమారుడ్ని పిలిచి పారేయ్‌మని చెప్పాను. అయితే దానిని తన జేబులో

పెట్టుకున్నాడు నా కుమారుడు. వెంటనే దానిని తన దగ్గర నుండి తీసివేసి చెత్త కుప్పలో పడవేశాను. అది పారవేసిన కొద్ది రోజుల తరువాత నేను నిద్రపోతుండగా దేదీప్యమైన కాంతిని చూడటం జరిగింది. ఆయన నా వైపే చూస్తూ చిరునవ్వు నవ్వుతున్నాడు. చూడగానే నా ఆత్మ గుర్తించింది – ఈయన యేసుప్రభువు అని. కానీ నేను "నా ఇష్టదైవం శివుడు, షిరిడీ సాయిబాబా కదా! నీవు కనబడ్డావు ఏంటి?" అని అడిగాను. కానీ ఆయన నా వైపు చూస్తూ నవ్వుతున్నాడు. కానీ నేను లేవలేకపోయాను. నా నోటి నుండి మాట కూడా రాలేదు. ఇది ఎంతసేపు జరిగిందో తెలీదు కానీ నేను ఆ సమయంలో ఏమీ చేయలేక పోయాను. దర్శనం అయిపోయిన వెంటనే సాష్టాంగపడి నమస్కరిద్దాం అని అనుకున్నాను. కానీ మోకరించి సాష్టాంగ పడదాము అనే సరికి నేను మోకాళ్ళ దగ్గరే ఆగిపోయాను.

ఇది జరిగిన కొద్ది రోజులకు మా ఇంటి దగ్గర ఉన్న క్రైస్తవ విశ్వాసి అయిన వీరయ్యగారి దగ్గరకు వెళ్ళాను. అతనితో నాకు కలిగిన దర్శనమును చెప్పి, నా ఆత్మ చర్చీకు వెళ్ళు అని అంటుందండి అని చెప్పాను. కానీ నాకు సిగ్గుగా ఉండి వెళ్ళలేకపోయాను. దీనికిముందు నాలుగు ఆదివారాలు చర్చీకి వెళ్దాం అని బయలుదేరి అక్కడ చర్చీ చుట్టూ తిరిగి వచ్చేవాన్ని. వీరయ్య గారు నన్ను తీసుకొని వెళ్ళి టౌన్ చర్చ్ పాస్టర్ గారికి (జె.యం.ప్రకాశ్‌రావు) గారికి నన్ను పరిచయం చేశారు. ప్రభువును చూశాను అని నేను చెబితే ఆయన నమ్మలేదు. అప్పటికి నా శరీరం అంతా విభూధి నామాలు చూసి నమ్మలేకపోయాడు. ప్రక్కనే ఉన్న నన్ను ఎరిగిన ఒక విశ్వాసి నా గురించి చెప్పటంతో అప్పుడు అంగీకరించారు. పాస్టర్‌గారు "ప్రతిరోజు వచ్చి ఇక్కడ ఉన్న (ట్రాక్స్) కరపత్రికలు చదువుతూ ఉండు" అని నాకు చెప్పాడు. ఆవిధంగా చేస్తూ ఉండగా ఒక మిత్రుడు బాప్తీస్మం తీసుకోవాలి అని చెప్పాడు. నేను ఉన్న పరిస్థితులను చూసి పాస్టర్‌గారు కొన్నిరోజులు ఆగమని చెప్పారు. ఆ సమయంలో బాప్తీస్మమునకు సిద్ధపడుతున్నాను. ఆ రోజు బాప్తీస్మమునకు సిద్ధపడి స్థానిక టౌన్ చర్చ్‌లో జె.యం. ప్రకాశ్‌రావు గారి దగ్గర నేను బాప్తీస్మమును పొందాను. బాప్తీస్మము తీసుకొని పైకి వస్తుండగా ఇంతకుముందు చూసిన దర్శనం మరియొక సారి కనబడింది. మహా తేజస్సును మరలా చూడగలిగాను. ఆనాటినుండి నేటివరకు ప్రభువును స్తుతిస్తూ ఆయన సేవలో కొనసాగుతున్నాను.

మరియొక సందర్భంలో బాప్తీస్మమునకు ముందు నందిగం ఆశీర్వాదం గారు (టీచర్) ఒక బైబిల్ ఇచ్చారు. అది తీసుకొని ఇంట్లో పెట్టాను. ఒకానొక రోజు ఆదికాండం మొదటి అధ్యాయము చదువుతూ నిద్రపోయాను. ఆ నిద్రలో గంభీరమైన స్వరం నేను వినగలిగాను. అది ఏమిటంటే 'బండ క్రింద ఉన్న ఓ పావురమా!' అనే స్వరం. నాకు రెండుసార్లు వినబడింది. అదేమిటో అని ఉలిక్కిపడి చూస్తూ బయటికి వచ్చి బజారులో చూశాను. నా లైన్‌లో ఎవరబ్బా ఇంత స్వరం ఉన్నవాళ్ళు? అని చూశాను. కానీ నాకు ఎవరూ కనపడలేదు. అప్పుడు మాటల గురించి పదేపదే ఆలోచించ సాగాను. అది దేవుని స్వరం అని అర్థం అయింది.

ఒకసారి మా ఇంటి దగ్గరలో ఉన్న వీరయ్య గారు వేరే ఊరు వెళుతూ వారి ఇల్లు చూడమని చెప్పి నాకు ఒక పత్రిక ఇచ్చారు. అది చదువుతూ నిద్ర పోయాను. స్వప్నంలో పరలోకం నుండి దేవదూతలు క్రిందకి దిగుతూ, పైకి వెళుతూ దేవుని గాన ప్రతిగానాలతో స్తుతిస్తూ ఉన్నారు. అలాంటి ఆరాధన నేనెప్పుడూ చూడలేదు. ఈ విధంగా దేవుడు, మహా దర్శనాన్ని నాకు చూపిస్తూ సేవ కొరకై నన్ను పిలుస్తున్నాడు. అప్పటికి నేను ఆర్.టి.సి. డిపార్ట్‌మెంట్‌లో పనిచేయుచున్నాను. ఈ విషయం నా కుటుంబం వారితో చెప్పాను. వారు అంగీకరించలేదు. చాలా బాధపడ్డారు కూడా! కానీ దేవుడు పదే పదే పిలుస్తూ ఉండటంతో నా ఉద్యోగాన్ని వదిలి సేవకొరకై వచ్చాను. యన్.ఆర్.టి. లోని కొంతమంది దైవ ప్రజలతో కలసి దేవుడు నాకిచ్చిన స్వరాన్ని వినియోగించుకొని కొని పాటలు పాడుతూ దేవుని సువార్తను చాటుతూ ఉన్నాను. ఇక్కడ నా ద్వారా అనేకమంది రక్షణలోకి వచ్చారు.

నేను ప్రభువును అంగీకరించిన తర్వాత నా కుటుంబీకులు కూడా ఒక్కొక్కరు దేవుడ్ని స్వీకరించడం జరిగింది. మొదట నా తల్లిగారు విశ్వసించారు. ఈ విధంగా

నా కుటుంబము అంతా ప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించారు. దేవుడు నాకు అనుగ్రహించిన భారాన్ని బట్టి 1000 మందిని రక్షణలోనికి రప్పించాలను కున్నాను. ఇప్పటికి నేను 800ల మందికి పైగా రక్షణ పొందేలా చేసాను. నా గురించి ప్రార్థన చేయండి.

నా యవ్వన ప్రాయంలో దురలవాట్లకు బానిస నయ్యాను. విపరీతంగా త్రాగేవాడ్ని. రోజుకు 30కారాకిల్లీలు నమిలేవాడ్ని. పేకాట ఆడేవాడ్ని. టౌన్‌లో ఉన్న పెద్ద పెద్ద మిత్రులతో కలసి మద్యపానం సేవించేవాళ్ళము. మా అమ్మ గారు చుక్కగారెల వ్యాపారం చేసేది. 1977వ సంవత్సరం లోనే రోజుకు 2000 రూపాయల వ్యాపారం చేసేవాళ్ళము. ఒక్కడినే కుమారుడను కాబట్టి చిన్నతనంలో తండ్రిని కోల్పోవడం వల్ల అల్లారు ముద్దుగా పెంచారు(అమ్మగారు, పెదనాన్నగారు). వారిచ్చిన డబ్బును, ఆస్తిని కూడా త్రాగుడు వల్ల అంతా పోగొట్టుకున్నాను. అట్లాంటి పరిస్థితిలో ప్రభువు నాకు దర్శనం రీతిలో కనబడి పాపాంధకారములో ఉన్న నన్ను, నా కుటుంబాన్ని రక్షించి, సంరక్షిస్తున్నాడు. నా కుటుంబం అంతా కూడా ప్రభువును విశ్వసించారు. ఇంతకంటే ఈ లోకంలో నాకు కావాల్సింది ఇంకేమీ లేదు. దేవుడు మంచి ఆరోగ్యమిచ్చి నిలువబెడితే మరి ఎక్కువగా సేవ చేయాలని ఆశిస్తున్నాను. నా గురించి ప్రార్థన చెయ్యండి.

**(సమాప్తం)**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

## 4 వ పేజి తరువాయి భాగం

లాడుచుండగా ఇదిగో! ఆయన తల్లియు, సహోదరులును ఆయనతో మాటలాడగోరుచు వెలుపల నిలుచుండిరి. అప్పుడొకడు – "ఇదిగో! నీ తల్లియు, నీ సహోదరులును మాటలాడవలెనని వెలుపల నిలిచియున్నార"ని ఆయనతో చెప్పెను. అందుకాయన – తనతో ఈ సంగతి చెప్పిన వారిని చూచి "నా తల్లి ఎవరు? నా సహోదరులెవరు?" అని చెప్పి, తన శిష్యులవైపు చెయ్యి చాపి, "ఇదిగో! నా తల్లియు, నా సహోదరులును. పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు" అని చెప్పెను.

**మత్తయి 12 : 46 – 50**

ఇందుమూలముగా తెలియున దేమనగా – ఇండియా దేశమందలి కులవ్యవస్థలో – "బ్రాహ్మణ" యను ఒక అగ్రకులము ఉన్నప్పటికిని, ఆ కులముతో సంబంధము లేని మరొక పరసంబంధమైన బ్రాహ్మణ వంశముందని వేదాల ద్వారా తెలియుచున్నది. ఈ బ్రాహ్మణ కులమునకు ఆద్యుడు – యేసు ప్రభువు.

ఆయన ఏ గుణ లక్షణాలు కలిగియున్నారో, అవన్నియు తాను స్థాపించిన తన వంశీయులకు ఉండ వలెనని బోధించారు. యేసు ప్రభువు చెప్పిన ఉపదేశమును తు.చ. తప్పకుండా ఎవరు అనుసరిస్తారో, అట్టివారే ఆయన యొక్క బ్రాహ్మణ వంశీయులు.

**ఈ దివ్య బ్రాహ్మణుడు – యేసు ప్రభువు. ఆయన కాక మరొకరు ఎవరైనా ఉంటే చెప్పవచ్చును. ఇది సవాలు కాదు. సత్యాన్వేషణ మాత్రమే!!**

**(సమాప్తం)**

# North East West South వార్తలు

## హన్నాకృప మెమోరియల్ చర్చ్
### సమర్పించు
## యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు
## యూత్ క్యాంప్

**మే 16 నుండి 20 వరకు**

**సోమ,మంగళ, బుధ, గురు, శుక్ర, వారాలు**

**జాయ్‌ఫుల్ ప్రోగ్రామ్ :**

'చక్కని విశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనమైన స్నేహితులతో, మనోహరమైన సంగీతముతో, క్రీస్తుతో ఆనందంగా సాగే ఐదు రోజుల గాస్పెల్ క్యాంప్‌కు యువతీ యువకులకు మా ఆహ్వానం.

**లొకేషన్ :**

గ్రేస్ సిటీ, దవురోళ్ళపల్లి గ్రామం, ఒ.డి.సి. మండలం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా.

(ఒ.డి.సి. సెంటర్ దగ్గరగల కొండకమర్ల వెళ్ళె దారిలో గ్రేస్ సిటి కలదు)

**క్యాంప్ సెటప్ :**

రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.

ప్రయాణపు ఖర్చులు ఒక చార్జి ఇవ్వబడును.

ఉచిత భోజన వసతి కలదు.

**మీరు చేయవలసినది :**

క్యాంప్‌కు బైబిలు, పెన్ను, నోట్సు, మీ వ్యక్తిగత వస్తువులు తెచ్చుకోవలెను.

ఇట్లు

**నతనయేల్ ఆర్. కొడవటికంటి**

యు.సి.యల్.ఐ. చర్చి,
ప్రేయర్ హిల్‌కాలనీ
ఒంగోలు – 523 001
ఫోన్ : 9908822365

## పాకిస్తాన్ లో క్రైస్తవ మంత్రి హత్య

**మార్చి 2, ఇస్లామాబాద్ :** పాకిస్తాన్ దేశంలోని ఏకైక క్రైస్తవ మంత్రి షహ్‌బజ్ బట్టి సాయుధులైన మత తీవ్రవాదుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు.

వివరాలు పరిశీలిస్తే పాకిస్తాన్ పీపుల్ పార్టీలో చేరి **2008**లో దేశీయ మైనారిటి వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి క్రైస్తవమంత్రి షహ్‌బజ్ బట్టి. 'మతదూషణ' చట్టం ఆధారంగా అమాయకులైన ముస్లిమేతరులు శిక్షకు గురికాకూడదని, దానికి మార్పులు చేయాలని షహ్‌బజ్ మరియు పంజాబ్ ప్రాంత గవర్నర్ సల్మాన్ తసీర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఈ చట్టం క్రింద మరణశిక్ష విధింపబడ్డ ఆసియా బిబి విషయం ప్రపంచ వ్యాప్తంగా పలు విమర్శలకు దారితీసింది.

వారి అభిప్రాయాన్ని, నిరసనను బహిరంగంగా తెలిపిన కొద్ది రోజుల్లోనే గవర్నర్ సల్మాన్ తసీర్‌ను హత్య చేశారు. బట్టిని కూడా హతమారుస్తామని తీవ్రవాదులు తెలియజేశారు.

ఎప్పటిలాగే తన కారులో కూర్చున్న మంత్రిపై అతి సమీపం నుండి ఎ.కె.**47** తో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ చట్టాన్ని ఎవరైనా ఎదిరిస్తే ఇదే గతి అంటూ ఆల్‌ఖైదా మరియు పాకిస్తాన్ తాలిబన్‌ల పేరుమీద కరపత్రికలు ఘటనా స్థలంలో లభించాయి.

నాలుగు నెలలకు ముందు బి.బి.సి.కి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'బట్టి' – మనకొరకు తన ప్రాణమిచ్చిన యేసును నమ్ముతున్నాను. సిలువ అంటే నాకు తెలుసు. ఆ సిలువను నేను వెంబడిస్తున్నాను అన్నారు.